నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 14, సెప్టెంబర్ 2024 16 పేజీలు




# భారీ వర్షాలకు జిల్లాలో అపార నష్టం

### రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపిన కలెక్టర్

ప్రభాతవార్త, సూర్యాపేట: జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వచ్చిన వరదలతో జరిగిన నష్టం పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శాఖల వారీగా ఎస్‌డిఆర్‌ఎఫ్/ఎన్‌డిఆర్‌ఎఫ్ నిబంధనల ప్రకారం రూపొందించిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని కోదాడ మున్సిపాల్టీలో వరదలతో యర్రమళ్ళ వెంటేశ్వర్లు, నాగం మురళి కృష్ణ మరణించినారని వారి కుటుంబ..

16లో..





# గొర్రెల పంపిణీ గోవిందా..!

- గొల్లుమంటున్న గొల్ల కురుమలు
- పోరాడి సాధించుకున్న జీవోలకు గాలికి వదిలేస్తున్న అధికార యంత్రాంగం
- రియాల్టర్ల గుప్పిట్లోకి వెలుతున్న ప్రభుత్వ భూములు
- గణనీయంగా పడిపోతున్న జీవాల పెంపకం
- గాడి తప్పుతున్న ప్రభుత్వం లక్ష్యం
- చెల్లించిన సొమ్ములకే తప్పని నిరీక్షణలు
- అయోమయంలో జీవాల కాపరులు

గుండాల ప్రభాతవార్త: గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకంపై ఆశావహుల్లో ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ గొర్రెలను పంపిణీ చేస్తుందా..! లేక రద్దు చేస్తుందా..? అని అయోమయానికి గురవుతున్నారు. దీనిపై గత 10 నెలల నుంంచి స్పష్టత ఇవ్వకపోవడంతో రెండో విడతలో తమ వాటాధనం కట్టిన లబ్ధిదారులు డబ్బుల తీసుకోవాలా, వద్దా అనే సందిగ్ధంలో కొట్టుమిట్లాడుతున్నారు. కరిసేటి పాములను, మండే ఎండలను లెక్క చేయకుండా మడుగు మత్తుకుళ్ళలోని మురికి నీటితోనే దాహార్తిని తీర్చుకుంటూ వలస పక్షుల సంచార జీవన గడుపుతున్న గొల్ల కురుమల గోసలను పరిష్కరించే నాధుడే కరువయ్యారు. పోరాడి సాధించుకున్న జీవోలను అధికార యంత్రాంగం సైతం అమలు చేయకుండా తొక్కి పడుతున్న సంఘటనలు జిల్లాలో లేకపోలేదు. ఫలితంగా ప్రభుత్వ భూములన్నీ కొంతమంది రియాల్టర్ల చేతుల్లోకి వెలుతున్నాయన్న ఆరోపణలు లేకపోలేదు.

2 లో..




# మండల విద్యావ్యవస్థలో మార్పురాదా..

- విధులు ఇక్కడ .. జీతం అక్కడ..
- ఆర్డర్లు లేవు, ప్రభుత్వ అనుమతి ఉండదు
- జోరుగా ఉపాధ్యాయుల అక్రమ డిప్యుటేషన్‌లు
- విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న అధికారులు
- అధికారుల తీరుపై విద్యార్థిసంఘాల ఫైర్

చింతపల్లి,ప్రభాతవార్త: నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో ఉపాధ్యాయుల డిప్యుటేషన్ ప్రక్రియ అస్తవ్యస్తంగా తయారై ప్రభుత్వ ఉత్తర్వులను అపహాస్యం చేస్తుంది.మండల విద్యావ్యవస్థ పని తీరుపై వరుస కథనాలు ప్రచురితమైనా విద్యాధికారులు పట్టించుకోకపోవడంతో వారి తీరు విస్మయానికి గురి చేస్తుంది.కాంగ్రెస్ ప్రభుత్వం డిఎప్యూటేషన్‌లను రద్దు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసినప్పటికీ ప్రభుత్వ ఆదేశాలను విద్యాధికారులు బేఖాతరు చేస్తున్నారు.

2లో...



# కోరలు చాస్తున్న విష జ్వరాలు..!

- చాపకింద నీరులా డెంగీ..!!
- సెప్టెంబర్‌లో 346కేసులు నమోదు

ప్రభాతవార్త, నల్లగొండ: కలుషిత నీరు, పెరుగుతున్న దోమల కారణంగా జిల్లాలో జ్వరపీడితులు పెరిగిపోతున్నారు. సీజన్‌లో వచ్చే వ్యాధుల కారణంగా ఆసుపత్రి బాట పడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ముఖ్యంగా నల్లగొండ జిల్లా పరిధిలో విషజ్వరాలు ప్రబలుతున్నాయి. వారం పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. వరదల దాటికి అన్ని జిల్లాల్లో జనజీవనం అస్తవ్యస్తమైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎడతెరిపి లేని వానలు ప్రజల ఆరోగ్యానికి ముప్పు తెస్తుంది. చాపకింద నీరులా డెంగ్యూ కోరలు చాస్తోంది.



2 లో..

# గొర్రెల పంపిణీ గోవిందా.!

మొదటి పేజీ తరువాయి

గతంలోని పాలకులు జీవాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని భూమి పంపిణీ పథకం కింద గొర్రెల కాపరుల సహకార సంఘాలకు అధికారికంగా పట్టాలు ఇచ్చింది. ఇటీవల భూముల రేట్లు పెరగడంతో సదరు భూములపై కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులతో పాటు చోటామోటా నాయకులు కబ్జా చేసేందుకు దొడ్డి దారిన ప్రయత్నాలు చేస్తున్న సంఘటనలు యాదాద్రి జిల్లాలో అనేకం చోటు చేసుకుంటున్నాయి. వీటిని కాపాడి జీవాల కాపరులకు చేయూతనివ్వాల్సిన అధికార యంత్రాంగం సైతం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నందన్న ఆరోపణలు లేకపోలేదు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన గొర్రెల పంపిణీ పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం మంగళవారం పాడే వాతావరణమే కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. జీవాల పెంపకాన్ని నమ్ముకుని బతుకు భారాన్ని కొనసాగిస్తున్న గొల్ల కురుములకు చేయూత అందించాలనే మహోన్నత లక్ష్యంతో గత ప్రభుత్వం అమలు చేసిన జీవాల పంపిణీ కార్యక్రమంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. పథకం అమలులో ఏమైనా లోపాలు జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలే తప్ప ఏకంగా ఏడాదికాలంగా గొల్ల కురుమల కుటుంబాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించే జీవాల పంపిణీ కార్యక్రమానికి ముగింపు చెప్పే పరిస్థితులు ఉన్నాయని, కొంతమంది అధికారులు స్పష్టత ఇస్తుండడంతో జీవాల కాపరులు ఉసురుమంటున్నారు. తరతరాల నుంచి వస్తున్న కులవృత్తినే నమ్ముకుని గొల్ల కురుములు జీవన పోరాటం సాగిస్తున్నారు. చేతివృత్తులకు నివ్వడంతో భాగంగా గత ప్రభుత్వం గొల్ల కురుమల కుటుంబాల్లోని 18 సంవత్సరాలు దాటిన ప్రతి వ్యక్తికి జీవాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీంతో అనేక కుటుంబాలకు ఆర్థిక పరిపుష్టి లభించినట్లయింది. పాలకులు మారగానే పతన రూపురేఖలని పూర్తిగా మార్చేయడమే కాకుండా ఏకంగా జీవాల పంపిణీ పథకానికి ఎగనామం పెట్టే పరిస్థితులు కనిపిస్తున్న ఈ సామాజిక వర్గాల నుంచి చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతిని సైతం దృశ్య సాధించకపోతున్న తీరు పట్ల గొల్ల కురుమల కుటుంబ సభ్యుల నుంచి తీవ్ర విమర్శలు మూటగట్టుకోక తప్పని వాతావరణం గ్రామాలలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. గత రెండు దశాబ్దాల కింద ఎన్నో పోరాటాలు చేసి జీవాల వృత్తిదారులు సాధించిన జీవో ఎంఎస్ నెంబర్ 559 సైతం అధికార యంత్రాంగం సైతం అమలు చేయకుండా తొక్కిపడుతుంది. ఈ జీవో ప్రకారం ప్రభుత్వ భూములు ఎక్కడున్నా జీవాల కాపరులు గొర్రెలను మేత మేపుకోవచ్చునని జూలై 9, 1996న అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ భూముల్లో ఎక్కడ తుమ్మ చెట్లు కలిగిన జీవాల మేతకోసం జీవాల కాపర్లు ఉచితంగా తుమ్మచెట్ల మండను కొట్టుకోవచ్చంటూ సాక్షాత్తు 1016 జీఓను ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన ఎక్కడా వీటిని అమలు చేస్తున్న సంఘటనలు మచ్చుకైనా కనిపించడం లేదు. ఎక్కడ కనిపించినా తుమ్మ చెట్లను అక్కడ అడ్డగోలుగా నరకడంతోపాటు ప్రభుత్వ పంచరాయి, చెరువు, కుంట శిఖం భూముల యాదాద్రి జిల్లా పరిధిలోని కొన్ని మండలాల్లో దర్జాగా రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతిలో కబ్జా గురవుతున్న సంబంధిత అధికారులు అటువైపు దృష్టి సాధించకపోవటంతో అన్యాక్రాంతమవుతున్నాయి. ఫలితంగా జీవాల మేత కోసం భూములు లభించకపోతుండడంతో అడ్డికి పావు షేరు గొల్ల కురుమలు జీవాలను అమ్ముకొని హైదరాబాద్, బొంబాయి వంటి ప్రాంతాలకు జీవనోపాధి కోసం వెళ్లాల్సిన దుస్థితి జిల్లాలో నెలకొన్నది. దీంతో జిల్లాలో గణనీయంగా జీవాల పెంపకం పడిపోయింది. దీంతో జిల్లాలో గణనీయంగా జీవాల పెంపకం పడిపోయింది. ఇది ఇలా ఉండగా దొరికిన చోటేల్లా అప్పు సప్పు చేసి ప్రభుత్వం పంపిణీ చేసే గొర్రెల పథకం కింద లబ్ధిదారుల కాంట్రిబ్యూషన్ కింద రూ.43,750 చొప్పున యాదాద్రి భువనగిరి జిల్లాలో 342 మంది డీడీలు చెల్లించి ఏండ్లు గడిచిపోతున్నాయి. గత ప్రభుత్వం గొల్ల కురుమల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ప్రతిష్టాత్మకంగా 2017 జూన్ 20న జీవాల పంపిణీ కార్యక్రమానికి ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టింది. ఏడేళ్ల గడిచిపోతున్న జిల్లాలో వేలాదిమంది లబ్ధిదారులకు జీవాలను పంపిణీ చేయాల్సి ఉండడం గమనార్హం. ఇదిలా ఉండగా జిల్లాలో 34,045 లబ్ధిదారులు ఉండగా మొదటి విడత 18,655 మంది లబ్ధిదారులకు జీవాలను పంపిణీ చేశారు. రెండవ విడత 15,390 మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేయాల్సి ఉండగా అందులో 3134 మంది లబ్ధిదారులు రూ.43,750 చొప్పున డీడీలు చెల్లించగా ఇందులో కేవలం 2,790 మంది లబ్ధిదారులకు మాత్రమే గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు. మరో 342 మంది లబ్ధిదారులు డీడీల రూపకంగా రూ.43,750 చొప్పున రూ.1,49,62,500ను చెల్లించి ఏండ్లు గడిచిపోతున్నా బాధిత లబ్ధిదారులకు జీవాలను ఇవ్వకపోయినా, కనీసం తాముడీడీ రూపకంగా చెల్లించిన కంట్రిబ్యూషన్ డబ్బులు సైతం తిరిగి చెల్లించకుండా ఏడాదికాలంగా జిల్లా అధికారుల చుట్టూ చెప్పుల అరిగేలా తిప్పుకుంటున్న తమగోడు వినే నాధుడే కరువయ్యారని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయంపై జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులను సంప్రదించగా జిల్లా పరిధిలో 342 మంది గొర్రెల పంపిణీ కోసం డీడీ రూపకంగా కాంట్రిబ్యూషన్ చెల్లించిన మాట వాస్తవమేనని, ఇందులో ఇటీవల తమ డీడీలు తమకు ఇవ్వాలని 236 దరఖాస్తులు చేసుకోగా తిరిగి వారికి ఇవ్వడం జరిగిందని, మరో 106 మంది లబ్ధిదారులకు మాత్రం తిరిగి డీడీల డబ్బులు చెల్లించాల్సి ఉందని పేర్కొంటున్నారు. డీడీల కాంట్రిబ్యూషన్ వాటా ధనం కోసం పుస్తె పోగులను తాకట్టు పెట్టి డబ్బులు చెల్లించి ఏళ్ల గడిచిపోయి విసిగి వేసారి అనేకమంది లబ్ధిదారులు తిరిగి డిడిల రూపకంగా చెల్లించిన డబ్బులు విత్ డ్రా చేసుకోవాలసిన దుస్థితి నెలకొన్న గొల్ల, కురుమల సామాజిక వర్గాల నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులు సైతం ఊగిసలాటలో ఉన్న జీవాల పంపిణీ కార్యక్రమంపై స్పష్టతన్వివడంతో పాటు బాధిత కుటుంబాలకు భరోసా నింపకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. కాగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని నిలిపివేస్తే క్షేత్రస్థాయిలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు జిల్లా గొర్రెల, మేకల పెంపకదారుల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తుంది.


# మండల విద్యావ్యవస్థలో మార్పురాదా..

మొదటి పేజీ తరువాయి



ఇది రాజకీయ వత్తిడినా ..లేక విద్యావ్యవస్థ పట్ల నిర్లక్ష్యమా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేస్తుంది కానీ కొందరు తమకు అనుకూలంగా ఉంటేనే అక్కడ విధుల్లో చేరుతుండగా, మరికొందరు అనుకూలమైన పాఠశాలలకోసం నిబంధనలను తుంగలో తొక్కి అక్రమ డిప్యుటేషన్లపై మండలాలు దాటి వస్తున్నారు. ఇంకొందరు ఉన్నా పాఠశాలల్లో విధులు నిర్వహించకుండా వారికి అనుకూలమైన ప్రదేశానికి రాజకీయ నాయకుల పైరవీలతో వెళుతున్నారు. దీంతో విధులు ఒకచోట, జీతం ఒకచోట అన్నట్లుగా మారింది ఉపాధ్యాయ డిప్యుటేషన్ వ్యవహారం.ఇదిలా ఉంటే అసలు విద్యాశాఖ విద్యార్థుల అవసరాలకోసం కాకుండా ఉపాధ్యాయుల కోరిక మేరకు బదిలీల ఉత్తర్వులు ఇచ్చారనే విమర్శలు వెల్లువెత్తాయి. ప్రజా ప్రతినిధులు ,రాజకీయ నాయకుల ప్రమేయం, ఉన్నతాధికారుల అండదండలతో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను ప్రభావితం చేస్తున్నట్లు ఆ వర్గాల్లో వినిపిస్తున్న టాక్. కొండమల్లేపల్లి మండలం గన్య నాయక్ తండా ప్రాథమిక పాఠశాల ఎస్జీటి టీచర్ నాగేందర్ చింతపల్లి మండలం హరిజనపురం ప్రాథమికిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు.వీరు చింతపల్లి మండలంలో విధుల్లో ఉంటారు.కొండమల్లేపల్లి మండలంలో జీతాలు తీసుకుంటారు. చింతపల్లి మండలంలో ఉపాధ్యాయుల శాతం అధికంగా ఉందని మండల విద్యాధికారి చెప్పే మాటలు నిజమైతే సరిపడా స్టాఫ్ ఉండగా, డిప్యుటేషన్‌పై ఇక్కడికి ఎందుకు వస్తున్నారు...కాలక్షేపం చేయడానికా... అనే ప్రశ్న తలెత్తుతోంది.అక్కడ పోస్టింగ్ ఉండి అక్కడ పాఠశాలలో పని చేయడం చేతకాక అక్కడి విద్యార్థులకు నష్టం కలిగించి పాఠశాలలను మూసివేసి వారికి అనుకూలమైన పాఠశాలకు వచ్చారనే విమర్శలు గన్యనాయక్ తండా ప్రజలు బాహాటంగానే చెబుతున్నారు.ఇదంతా ప్రజా ధనాన్ని వృధా చేయడానికా..లేక ఉన్నతాధికారులు కాసులకు కక్కుర్తిపడి ఆదేశాలుజారీ చేస్తున్నార అనే అనుమానాలు కలుగుతున్నాయి.పిల్లలు ఎక్కువగా ఉన్న పాఠశాలల్లో సర్దుబాటు చేస్తే అక్కడికి వెళితే తలనొప్పని కొందరు సుముఖంగా లేరని , ఉత్తర్వులు కాకుండా అధికారుల మౌఖిక ఆదేశాలు, పైరవీలతో పని చేస్తున్నవారూ ఉన్నారనే విమర్శలు ఉన్నాయి.వాస్తవానికి సర్దుబాటు ఆర్డర్ పొందినవారు ఎక్కడ పని చేస్తున్నారు, ఎందరు రిపోర్టు చేశారనే రికార్డులు సక్రమంగా లేవని తెలుస్తోంది.అసలు మౌఖిక ఆదేశాలతో వారిని ప్రధానోపాధ్యాయులు ఎలా చేర్చుకుంటున్నారనే ప్రశ్న తలెత్తుతుంది.మార్గదర్శకాల ప్రకారం ఉత్తర్వులు ఇవ్వకపోవడం,ధిక్కరిస్తే వెంటనే చర్యలు లేకపోవడం దీనికి కారణంగా తెలుస్తోంది.నిబంధనలు ఉల్లంఘించి ఉత్తర్వులు జారీ అవుతుండటంతో వాటికి విలువలేకుండా పోతుందన్న చర్చ జరుగుతోంది.ఉపాధ్యాయ డిప్యుటేషన్ ప్రక్రియలో ముందుగా పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో మాత్రమే జరగాలి.తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే ఒకే మండల పరిధిలోని పాఠశాలల మధ్య డిప్యుటేషన్‌లపై పంపించవచ్చు.కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నత పాఠశాల టీచర్లను మాత్రం అదే మండలాల్లోని పాఠశాలలకు పంపించే వెసులుబాటుంది.కానీ ప్రస్తుం నిబంధనలు గాలికి ఒదిలేసి ప్రాథమిక , ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు తమకు నచ్చిన ప్రాంతంలో ఇతర మండలాలు,నియోజకవర్గాలకు సైతం డిప్యుటేషన్లపై వెళుతున్నారు. జిల్లా అధికారుల అనుమతులతో జరిగిన డిప్యుటేషన్‌లలో సైతం అక్రమాలు చోటు చేసుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.ఇక జిల్లా కలెక్టర్,డిఈవో అనుమతులు లేకుండానే అక్రమంగా మరికొందరు డిప్యుటేషన్లపై వెళ్లారు.అక్రమ డిప్యుటేషన్ల వల్ల అసలు విద్యార్థులు లేని పాఠశాలల్లో స్టాఫ్ ఉండగా, విద్యార్థులు ఉన్న దగ్గర టీచర్స్ లేక పిల్లలు చదువులు వెనుకబడిపోతున్నాయి.ప్రజా ప్రతినిధులు ,రాజకీయ నాయకుల ప్రమేయం ఉన్నతాధికారుల అండదండలతో ఉపాధ్యాయులు వారికి నచ్చిన చోట విధులు నిర్వహిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చింతపల్లి మండల కేంద్రాన్ని పునరావాసంగా చేసుకొని ఇతర మండలాల నుండి అక్రమ డిప్యుటేషన్‌లపై వచ్చి విధులు నిర్వహిసునతన్న ఉపాధ్యాయులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యావేత్తలు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

**విచారణ జరపాలి: విద్యార్థి సంఘాల డిమాండ్. బూడిగ వెంకటేష్, ఎస్ఎఫ్ఐ దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జ్**



అక్రమ డిప్యుటేషన్లకు అధికారులు సైతం సహకరిస్తున్నారు. ఇతర మండలాల నుండి డిప్యుటేషన్లపై నాగార్జునసాగర్-హైదరాబాద్ హైవేపై చింతపల్లి మండలం ఉండటంతో ఈ మండలాన్ని పునరావాస కేంద్రంగా ఉపాధ్యాయులు మార్చుకొని వారికి అనుకూలమైన పాఠశాలను ఎంచుకుని విధులు నిర్వహిస్తున్నారు.దీంతో పేద విద్యార్థులు నష్టపోవడంతోపాటు జీతాల పేరుతో ప్రజా ధనం దుర్వినియోగం అవుతుంది.డిప్యుటేషన్లపై వెళ్లినవారికి సైతం అనుకూలంగా జీతాలు జారీ చేస్తున్న కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి.డిఈవో దృష్టి సారించకపోవడం,ఒక్కొఎంఈవో 5,6 మండలాలకు ఇన్చార్జ్‌గా కొనసాగడం,కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు,నోడల్ అధికారులు పట్టించుకోక పోవడంవల్లనే విద్యావ్యవస్థ గాడి తప్పుతోంది.

# కోరలు చాస్తున్న విష జ్వరాలు...!

మొదటి పేజీ తరువాయి

ఇతర సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది.

### పెరుగుతున్న డెంగీ కేసులు....

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా డెంగీ విస్తరిస్తోంది. గత కొన్ని రోజులుగా డెంగీ లక్షణాలతో ఆసుపత్రుల బాట పడుతున్న వారి సంఖ్య బాగా పెరిగింది. ఈ విషయాని అధికారులు అధికారికంగా వెల్లడించనప్పటికి...జిల్లాలోని పలు ఆసుపత్రుల్లో ఉన్న సమాచారం మేరకు కేసుల సంఖ్య బాగా పెరిగినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందటున్న వైద్యులు...వ్యాధుల నివారణకు తగు జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నారు. మరోవైపు జిల్లా యంత్రాంగం వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టింది. ముఖ్యంగా వరద ప్రభావిత ప్రాంతాలపై దృష్టి సారించింది. రోగుల సంఖ్య ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడి ప్రజలను అప్రమత్తం చేసింది.

### అవగాహన ముఖ్యం....

నల్లగొండ ప్రభుత్వం జనరల్ ఆసుపత్రిలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఆసుపత్రి వైద్యులు వివరించారు. అవసరమైన మేరకు రోగులకు అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ స్వప్న పేర్కొన్నారు. వ్యాధులు సోకి ఆసుపత్రికి రావడం కంటే వ్యాధుల భారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని ఆమె సూచించారు.

### నల్లగొండ జిల్లాలో కేసులు...

వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లాలో గత జనవరి నుండి నేటి వరకు నమోదైన కేసుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. డెంగ్యూ కేసులు జనవరిలో 11, ఫిబ్రవరిలో 19, మార్చిలో 20, ఏప్రిల్‌లో 10, మేలో 8, జూన్‌లో 17, జూలైలో 67, ఆగస్టులో 186, సెప్టెంబరులో 3, మొత్తం 341కేసులు నమోదు అయ్యాయి. అదేవిధంగా చికెన్‌గున్యా కు సంబంధించి మార్చిలో రెండు మేలో రెండు జూలైలో 3 ఆగస్టులో 1 మొత్తం 8 కేసులు నమోదయ్యాయి. మలేరియా విషయానికొస్తే సరికి గత జూలై నెలలో ఒకే ఒక్క కేసు నమోదు అయింది. వైరల్ ఫీవర్లకు సంబంధించి మొత్తం 12,372 కేసులు నేటి వరకు నమోదు అయ్యాయి. జనవరిలో 1554, ఫిబ్రవరిలో 1432, మార్చిలో 1464, ఏప్రిల్‌లో 1340, మేలో 1332, జూన్‌లో 1246, జూలైలో 1393, ఆగస్టులో 2264, సెప్టెంబర్‌లో 346కేసులు నమోదు అయ్యాయి.

### బాధితులు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి....

అనుకోని విధంగా వ్యాధుల భారిన పడిన వారు మరింత అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. డెంగీ జ్వరం బారిన పడిన వారిలో రక్తంలో ప్లేట్ లెట్స్ సంఖ్య తగ్గడం కనిపించే ప్రధాన సమస్య. ప్లేట్‌లెట్స్ 10వేల కంటే తగ్గినప్పుడు ఈ సమస్య ప్రమాదకరంగా మారుతుంది. ఇక రోగ నిరోధక శక్తి తక్కువ ఉన్నావారు ఈ సమయంలో గతు జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా ఆహారం విషయంలో శ్రద్ధ పాటించాలి. శరీరానికి మేలు చేసే ఆహారాన్ని తీసుకోవాలి. రోగ నిరోధక శక్తి పెంపొందించేందుకు ఉదయం లేచిన వెంటనే వేడి నీటిలో కొద్దిగా మిర్యాల పొడి వేసుకొని తాగాలి. ప్రతిరోజు ఉడకబెట్టిన గుడ్డు తినాలి. అల్పాహారంలో జొన్న లేదా గోధుమ రొట్టెలు, రాగి జావ, జొన్న జావ వంటి ఆహారం తీసుకోవాలి. మధ్యాహ్న భోజనంలో అన్నం, చపాతి, తాజా ఆకుకూరలు ఉడికించినవై ఉండేలా చూసుకోవాలి. వ్యక్తిగతంగా తగిన జాగ్రత్తలు తీసుకోవడం వలన రోగాలు దరి చేరకుండా కాపాడుకోగలం. అత్యవసర సమయంలో ప్రజలు నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులను సంప్రదించవచ్చు.

### సీజనల్ వ్యాధులు రాకుండా వైద్యుల సూచనలు...

1.మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి వ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి.

2.దోమల నియంత్రణకు పరిసరాల పరిశుభ్రత పాటించాలి. రోడ్లకు ఇరువైపులా మోరీ, నీటి మడుగులు, ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.

3.ఇంట్లో చేసిన ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలి. బయట ఆహారానికి కొద్ది రోజులు దూరంగా ఉండాలి. కాచి చల్లార్చి వడపోసిన నీటిని తీసుకోవాలి.

4.ఇంటి సమీపంలో సీజనల్ వా ్యధుల భారిన పడిన వారిని గుర్తిస్తే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వాలి. దీంతో ఆ ప్రాంతంలో వా ్యధులు వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవచ్చు.

5.దోమ కుట్టిన వారం లోపు సమస్య లక్షణాలు కనిపించే అవకాశం ఉంది. కళ్ళు తిరగడం, శరీరంపై దద్దుర్లు వస్తుంటే డెంగీ నిర్ధారణగా భావించి వైద్యులను సంప్రదించాలి.

## కేపిఆర్ నగర్‌లోని గణపతి మండపం వద్ద అన్న ప్రసాద వితరణ

*చౌటుప్పల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణానికే తలమానికంగా నిలుస్తున్న కళ్లెం పెంటారెడ్డి కాలనీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. కెపిఆర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద శుక్రవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక కాలనీలోని ఐఆర్‌ఎ గ్లోబల్ పాఠశాల నిర్వాహకులు నీళ్ల శ్రీకాంత్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో భవిష్యత్తులు మరిన్ని ఉత్సవాలను నిర్వహించు కునేలా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అనంతరం పెద్ద సంఖ్యలో మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, ఎస్‌ఐ యాదగిరి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, రామాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, కాలనీ అధ్యక్షులు సింగిరెడ్డి



శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగిడిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి అవిశెట్టి లింగస్వామి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గజం తులసీరాం, కమిటీ ప్రతినిధులు ఆకుల శ్రీకాంత్, యానాల రాజశేఖర్‌రెడ్డి, బొంగు గోపాల్‌గౌడ్, బూర్గు లెనిన్‌రెడ్డి, వెలిగ రాజిరెడ్డి, డా॥మహిపాల్‌రెడ్డి, ప్రసాద్, కల్యాణ్, దర్శనపు యాదయ్య, బొక్క విక్రమ్‌రెడ్డి, మేడిశెట్టి సతీష్‌కుమార్, బొంగు వెంకటేశం, పొట్ట శ్రీనివాస్, సతీష కుమార్, యాస లింగారెడ్డి, గజం శ్రీకాంత్, సింగిరెడ్డి వెంకట నర్సింహారెడ్డి, ప్రదీప్‌రెడ్డి, యాస శివారెడ్డి తదితరులున్నారు. అదే విధంగా పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం, హనుమాన్‌నగర్, విద్యానగర్, బిసి కాలనీ తదితర కాలనీల్లో వినాయక

## నేరాలు-దారుణాలు

## అనారోగ్యంతో బీజేపీ కౌన్సిలర్ మృతి

*నల్లగొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:*



నల్లగొండ బీజేపీ సీనియర్ నాయకురాలు 11వ వార్డు కౌన్సిలర్ కంకణాల లక్ష్మమ్మ(80) పట్టణంలో గ్రీన్ సిటీలోని తమ నివాసంలో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందారు. మృతదేహానికి శుక్రవారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, కమిషనర్ ముసబ్ హమ్మద్ సయ్యద్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్, కౌన్సిలర్లు బండారు ప్రసాద్, దాసరి గోవమ్మ, సీపీఎం నాయకులు సయ్యద్ హాషం, ఎండీ సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, దండంపెల్లి సత్తయ్య, దండంపల్లి సరోజ, నలపరాజు సైదులు, భూతం అరుణకుమారి, వివిధ పార్టీల నాయకులు, బీజేపీ కార్యకర్తలు తదితరులు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## చదువే భవిష్యత్తు కాదు.. జీవించడానికి అనేక మార్గాలు ఉన్నాయి: డా॥యశోద

*చౌటుప్పల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*

పట్టుదల, ఆత్మస్థైర్యంతో విద్యార్థినీలు ఎంచుకున్న లక్ష్య సాధన కోసం పాటుపడాలని జిల్లా ఆరోగ్యశాఖ అధికారి ఎల్.యశోద అన్నారు. మండలంలోని తూఫ్రాన్‌పేట గ్రామంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలలో ఆత్మహత్యల నివారణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆమె హాజరై ప్రసంగించారు. విద్యార్థులు చదువులో ఫెయిల్ అయినామని ఆత్మహత్యలు చేసుకోరాదని, జీవితం ఎంతో విలువైందన్నారు. చదువు ద్వారా భవిష్యత్తు దొరుకుతుందని, చదువు మాత్రమే భవిష్యత్తు కాదని, జీవించడానికి అనేక మార్గాలు ఉన్నా



యన్నారు. ప్రణాళికా బద్ధంగా చదివితే మంచి ఫలితాలను సాధించ వచ్చన్నారు. ఏదైనా సమస్యలు ఉత్పన్నం అయిన సమయంలో టోల్‌ఫ్రీ నెం. 14416కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా॥రామకృష్ణ పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా॥సుమన్ కల్యాణ్, డా॥ప్రీతి స్వరూప్, డా॥సంపత్, స్వప్న, మనోహర్, మధు మోహన్‌రావు, సత్యనారాయణ, ఇస్తారి, ఆశాలు రేణుక తదితరులున్నారు.

## భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలి

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13:*



భక్తి శ్రద్ధలతో ప్రజలు గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలని హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ గౌరవ సలహాదారులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు యడవల్లి నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ 1వ వార్డు అంజనేయస్వామిఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాదుని వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రజలలో భక్తి భావం పెరిగిందని ఇది సమాజంపై ఎంతో మంచి ప్రభావాన్ని చూపిస్తుందన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, చాపల సైదులు, పేరూరు గోవింద్, అనుముల మహేష్, అనుముల సాయికుమార్, చినాల రవి, పేరూరి కోటయ్య, నరేష్, అనుముల అనిల్‌కుమార్, మధు, ప్రశాంత్, అవుల సైదులు, చాపల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్న బొక్క జైపాల్‌రెడ్డి, రాచమల్ల శ్రీనివాస్

*బీబీనగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*



హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై హైద్రాబాద్‌లో కాంగ్రెస్ గుండాలు దాడులను ఖండిస్తూ పాడికి మద్దతుగా శుక్రవారం హైద్రాబాద్‌కు బయలుదేరిన బిఆర్‌ఎస్ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య అని మండల రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్‌లు అన్నారు. శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ గుండాలు దాడి వందల మంది రౌడీలు కోడిగుడ్ల రాళ్లతో తోసే వచ్చి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేశారన్నారు. చిల్లర రాజకీయాలను చేయడం సరికాదన్నారు. అరెస్టు అయిన వారిలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, కొలను దేవేందర్‌రెడ్డి, జక్కి నాగేష్, చీర ఐలయ్య, కొంతం భాస్కర్, సోమ రమేష్, డబ్బీకార్ రాజేశ్వర్, ఆల్ల బలవంతరెడ్డి, లింగారెడ్డి, మునుకుంట్ల సత్య నారాయణ, మంచాల నాగేష్, కనకబోయిన రాజమల్లేశం, నర్సింహాచారి, దేవేందర్‌రెడ్డి, భాస్కర్ తదితరులున్నారు.

## గణేష్ మండపాల వద్ద అన్న ప్రసాద వితరణ

*బీబీనగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీ వినాయక మండపంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మనోర్మసింగ్-విజయసింగ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పోట్కోళ్ల శ్యామ్‌గౌడ్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గుప్తాలు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి టంటం లక్ష్మయ్య, పంజాల వెంకటేశం, గోళి నరేందర్‌రెడ్డి, పంజాల పెంటయ్య, సురేష్, బెండ ప్రవీణ్, సామల వేణు, టంటం రాఘవేందర్, శ్రీనివాస్; అంజి, లింగేష్, శ్రీశైలం, ధనుంజయ్య, చంద్రశేఖర్, మహేష్ తదితరులున్నారు.

## బిఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*



హైద్రాబాద్‌లో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ గుండాల దాడిని నిరసిస్తూ కౌశిక్‌రెడ్డికి సంఘీభావంగా హైద్రాబాద్‌కు తరలి వెళ్తున్న బిఆర్‌ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టులు చేశారు. శుక్రవారం అరెస్టు అయిన నాయకులను నారాయణపురం పోలీస్ స్టేషన్‌కు తరలించి సాయంత్రం విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో తెలంగాణ బిక్షం, నర్రి నర్సింహా, ఎద్ల సతీష్ యాదవ్, ఏర్పుల అంజమ్మ, చింతకింది ఉష, గంట పరమేష్, ఎర్రోళ్ల లింగస్వామి, ఎర్రోళ్ల వెంకటేశం, కిరణ్, పక్కీర్, ఆంజ నేయులు, యాదిరెడ్డి, వెంకటేశం, నర్సింహా, వెంకటేశం తదితరులున్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13:*



మాజీ మంత్రి హరీష్‌రావు అక్రమ అరెస్టును ఖండిస్తూ హైదరాబాద్‌కు బయలుదేరిన హాలియా బీఆర్ఎస్ నాయకులను పోలీసులు గురువారం అర్ధరాత్రి ముందస్తుగా అరెస్టులు చేశారు. ఈఅరెస్ట్‌లో హాలియా మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వద్దే సతీష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## జిట్టా బాలక్రిష్ణారెడ్డికి ఘన నివాళ్లు..

*బీబీనగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో దివంగత తెలంగాణ ఉద్యమ నేత జిట్టా బాలక్రిష్ణారెడ్డికి ఘనంగా నివాళ్లు అర్పించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, మాజీ సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, నాయకులు కడెం సాయిలు, దేశం ముత్యాలు, సుర్వి వేణు, చింతల సుదర్శన్‌రెడ్డి, వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి, చెరుకు భాస్కర్‌గౌడ్, గాంద్ల రవి, పంజాల అశోక్, బాలరాజు, బత్తుల శ్రీనివాస్, శేషు హనుమంతరావు, రాజమల్లేశం, చిన్నగల్ల అశోక్, తోట మహేష్ తదితరులున్నారు.

## వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

నడిగూడెం,సెప్టెంబర్13,ప్రభాతవార్త :



సీపీయం సీనియర్ నాయకులు సీతారాం ఏచూరి మృతి వామపక్ష ఉద్యమానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని మండల సీపీయం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సీపీయం పార్టీ కార్యాలయంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్లమెంట్ సభ్యుడిగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. సీపీయం అఖిల బారత ప్రధాన కార్యదర్శిగా ప్రజా సమస్యలపై పోరు సాగించి పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. జాతీయ రాజకీయాల్లో దేశ సంకీర్ణ ప్రభుత్వాలలో బీజం వేసిన నాయకులు ఏచూరి అని అన్నారు. కార్మికుల సమస్యలపై రాజీ లేని పోరాటాలు చేశారన్నారు. దేశ ప్రజలను సఫిఠితం చేసి ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చి కార్మిక వర్గాలలో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీయం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొరట్ల శ్రీనివాస్, రమేష్ ప్రసాద్, మల్లేషాదవ్, అనుమయ్య, సుధాకర్‌రెడ్డి, మల్లెల వెంకన్న, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతా వాతావరణంలో గణేష్ నిమజ్జనాన్ని జరుపుకోవాలి

నడిగూడెం,సెప్టెంబర్13,ప్రభాతవార్త :



ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలని, డీ.జేలకు అనుమతి లేదని, మునగాల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో శుక్రవారం జరిగిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిటీల చైర్మన్‌లకు, సభ్యులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. సాగర్ ఎడమ కాలువలో విగ్రహాలను నిమజ్జనాలు చేయవద్దని అన్నారు. చెరువుల్లో నిమజ్జనం చేసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో రెవెన్యూ, పోలీసు, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఉదయం 5 గంటల నుంచే నిమజ్జనం ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్‌ఇమామ్, ట్రాన్స్‌కో ఏఈ సైరా, ఏఎస్సైలు జగనాధం, మల్సూర్, సిబ్బంది నరేష్, జానిపాషా, సురేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలి

మునగాల ప్రభాతవార్త:



భక్తిశ్రద్ధలతో పూజ నిర్వహించాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం టీచర్స్ కాలనీలో వినాయకుని వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికైన పండుగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించి ప్రశాంత వాతావరణాన్ని కల్పించాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, అక్కినపల్లి రవి, అచ్యుత్ ఉపేందర్ గిరి, గోవర్ధన్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సౌకర్యాల కల్పనకు నివేదిక

నడిగూడెం,సెప్టెంబర్13,ప్రభాతవార్త :

స్థానిక కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో సౌకర్యాలు కల్పించాలని ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని అధికారులకు విన్నవించగా జిల్లా వైద్యవిధాన పరిషత్ అధికారులు కలెక్టర్‌కు నివేదిక పంపినట్లు బీఆర్ఎస్ నాయకులు అనంతుల ఆంజనేయులు తెలిపారు. ల్యాబ్ టెక్నిషియన్‌లు, ఫార్మాసిస్టుల కొరత ఉండడంతో జిల్లా వైద్యాధికారులు కలెక్టర్‌కు నివేదించడం సంతోష దాయకమని అన్నారు. స్పందించిన కలెక్టర్ జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారిణి సిబ్బంది కొరత తీర్చాలని ఆదేశించారు. రెండు రోజుల క్రితం బీఆర్ఎస్ నాయకులు ఆసుపత్రిని తనిఖీ చేసి సమస్యలను గుర్తించి జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులకు విన్నవించగా వారు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు ఆంజనేయులు తెలిపారు.

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

నడిగూడెం,సెప్టెంబర్13,ప్రభాతవార్త :



బీఆర్ఎస్ నాయకులు పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడికి పాల్పడడం, గృహ నిర్భంధం చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రమైన నడిగూడెంలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళనకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ముందస్తుగా పోలీసులు శుక్రవారం వారిని అరెస్టు చేశారు. అనంతరం వ్యక్తి పూచికతుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు మాట్లాడుతూ... అక్రమ అరెస్టులను ఖండించారు. పాడి కౌశిక్‌రెడ్డిపై దౌర్జన్యానికి పాల్పడడం అన్యాయమని అన్నారు. అక్రమ అరెస్టులు కొత్తేమి కాదని అన్నారు. ప్రశ్నించే వారి గొంతులను నొక్కడం ఎంతమేరకు సమంజసమని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నర్సిరెడ్డి, నాయకులు దాసరి శ్రీను, భువనగిరి ఉపేందర్, కే.శ్రీను, వట్టికూటి చంద్రయ్య, వీరబాబు, వీరస్వామి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ఈదయ్య,వీరగోవిందు, శ్రీను, తదితరులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

## నాణ్యమైన సాంకేతిక విద్యను అందించడమే కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లక్ష్యం

-బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అవగాహన సదస్సు



**కోదాడ ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన సాంకేతిక విద్యను అందించటమే కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లక్ష్యమని కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగం ఉపాది అవకాశాలు కల్పించే విధంగా విద్యను అందించడమే కళాశాల ధ్యేయమన్నారు. కళాశాలలోని వసతులను వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కళాశాలలో చదువుతోపాటు కరికులం కోకరికులం అంశాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో అర్హత కలిగిన అధ్యాపకులతో పాటు ల్యాబ్లు డిజిటల్ లైబ్రరీ వంటి సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ విభాగంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఇరిగేషన్, కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్‌లో ఉన్నతాధికారిగా ఎంపిక అయిన కళాశాల పూర్వ విద్యార్థిని మర్రి వెంకటరమణను కళాశాల చైర్మన్ అభినందనలు తెలిపే ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, ఎకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, ఎవో కృష్ణారావు, హెచ్ఓడీలు ఎన్.రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి, జనార్ధన్, ఎజాజ్ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.







## ఓటర్ల జాబితాల ప్రదర్శన

నడిగూడెం,సెప్టెంబర్13,ప్రభాతవార్త :



మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కార్యాలయాల నోటీసు బోర్డులపై ఓటర్ల జాబితాల ముసాయిదాలను శుక్రవారం ప్రదర్శించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు ఓటర్ల జాబితా ముసాయిదాలను ప్రదర్శించారు. ఈ నెల 18న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ నెల 14 నుంచి 21 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. 26న అభ్యంతరాలను పరిశీలిస్తారు. 28న తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్‌ఇమామ్, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

కోదాడ ప్రభాతవార్త:



అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ నయీమ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులకు నిరసనగా ధర్నా నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులను ఎటువంటి సమాచారం లేకుండా గత రాత్రి నుండి పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించి ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు బంద్‌లు చేసుకునే హక్కు ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులు అండతో నియంత పాలన చేస్తుందన్నారు. ప్రజల స్వేచ్ఛను హరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గట్ల కోటేశ్వరరావు, కర్ల సుందర్ బాబు, పిట్టల భాగ్యమ్మ, చలిగంటి వెంకట్, అబ్బు, అభిధర్ నాయుడు, దొంగరి శ్రీను, ఇమ్రాన్, నిస్సార్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

మునగాల ప్రభాతవార్త:

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని కోదాడ మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి అన్నారు. మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో ఇందిరమ్మ బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, రాజకీయాలక తీతంగా కుల మతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ పద్ధతిలో పండుగ జరుపుకోవాలని అన్నారు. ఆ గణనాధుడి దీవెనలతో ప్రతి ఒక్కరికి సుఖ సంతోషాలతో పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని అన్నారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ గణేష్ నిర్వహణ కమిటీ సభ్యులు చామకూరి వెంకటేష్, అశోక్, దాసోజు ధనుష్ సాయి, భార్గవ్ సాయి, తోకల చరణ్, పార్థు, కృపాకర్, బుద్ధి జితేందర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాలలోకి అన్నదానం మిన్న - వేముల

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



ఏ దానమైనా సంతృప్తి చెందని మనిషి పట్టెడు అన్నం కడుపునిండా తినగానే చాలు అంటాడు అంతటి తృప్తినిచ్చే అన్న దానం అన్ని దానాలలోకీ మిన్న అని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. శుంకరవారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన వినాయకమండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వడ్డె భూపాల్ రెడ్డి, నల్ల వెంకన్న, కొండూరి శంకర్, వాస నగేష్ , స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

### మధ్యాహ్నభోజన మెనూను ఖచ్చితంగా పాటించాలి -డిఈఒ



**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** పాఠశాలలో విద్యార్థుల హాజరుశాతం పెంచడంతో పాటు వారికి నాణ్యమైన విద్యను అందించి పదవతరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కార్యాచరణ చేపట్టాలని నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి సూచించారు. పాఠశాలల తనిఖీలలో భాగంగా శుక్రవారం ఆయన మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో మమేకమై అభ్యసనా ప్రక్రియను పరిశీలించి మాట్లాడారు. అత్యధిక జీపిఏ సాధించే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించి మెనూ పాటించాలని నిర్వాహ కులకు సూచనలు ఇచ్చారు. ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశం లో సమయపాలన పాటిస్తూ మ్యణ బోధన అందించాలని తెలిపారు. అమ్మఆదర్శ పాటశాలలో భాగంగా నియోజకవర్గానికి ఒక మోడల్ స్కూల్‌గా ఎంపికైన పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. కార్య క్రమంలో మండల విద్యాధికారి కుకుట్ల నర్సింహ్మా, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నరేష్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహేంద్ర జీపు బైకును ఢీకొట్టడంతో వ్యక్తి మృతి



**పెద్దవూర, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** మహేంద్ర జీపు బైకును ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శు క్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి సాగర్ మండలం నెల్లికల్ గ్రామానికి చెందిన చెన్నబోయిన వెంకటేశ్వర్లు(35) అతని భార్య ప్రేమలతతో కలిసి ఆసుపత్రి పని నిమిత్తం నెల్లికల్ నుండి మోటార్ సైకిల్‌పై బయలు దేరి పెద్దవూరలోని తుమ్మచెట్టు ఎక్స్ రోడ్డు దగ్గర తన అత్తగారిని తీసుకపోవడానికి గాను సమస్క సారక్క మీదుగా తుమ్మ చెట్టు వైపు వస్తున్నారు. బెట్టెల సమీపంలో గల కరెంట్ సబ్‌స్టేషన్ వద్దకు రాగా 5.30గంటల సమయంలో ఎదురుగా వెళ్తున్న ఒక మహేంద్ర జీపు నెంబర్ టీఎస్07జెఎల్6003 గల దాని డ్రైవర్ కొప్పుల కార్తీక్ అను అతను వాహనాన్ని అతివేగంగా జాగ్రత్తగా నడిపి సదరు వెంకటేశ్వర్లు వెళ్తున్న మోటార్ సైకిల్‌ను ఎదురుగా ఢీకొట్టడం జరిగింది. దాంతో మోటార్ సైకిల్‌పై ఉన్న వెంకటేశ్వర్లుకి, అతని భార్య ప్రేమలతకి తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. వారిని 108 అంబులెన్స్‌లో మొదట నాగార్జునసాగర్ ఆసుపత్రికి తరలించి అక్కడ నుండి హైదరాబాద్ తరలించగా వెంకటేశ్వర్లు చనిపోయాడు. సదరు వెంకటేశ్వర్లు పెద్దవూర మండల పర్వేదులలోని సబ్‌స్టేషన్‌లో జూనియర్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్నాడని అతని భార్య ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయి సంతానం కలరు. మృతుని తమ్ముడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

## అభ్యంతరాల సవరణకు ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల



**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గ్రామ పంచాయితీ రెండవ సాధారణ ఎన్నికల కొరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నార్కట్‌పల్లిలో మండలంలోని గ్రామ పంచాయితీ ల వార్డుల వారీ ముసాయిదా ఓటర్ల జాబితాను శుక్రవారం కార్యా లయం నోటీసు బోర్డుపై ఉంచారు మండల అభివృద్ధి అధికారి బి.సుధాకర్. ఈ నెల 14 నుండి 21 వరకు ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా ఎంపిడిఓ కార్యాలయంలో సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ హరినాథ్ రాయుడు, పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సత్తయ్యకు నివాళులు అర్పించిన పార్టీ నాయకులు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సనియర్ నాయకులు యాదవ సంఘం అధ్యక్షుడు నల్లబోతు సత్తయ్య తండ్రి నల్లబోతు లింగయ్య అనారోగ్యంతో అకా లమరణం చెందగా ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ పలువురు నాయకులు నివాళులు అర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య లింగయ్య మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, పల్లె నరేందర్ రెడ్డి, నల్లబోతు సత్తయ్య, సోమనబోయిన యాదయ్య, బొడిగె స్వామి, అంతటి స్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి జోహార్లు అర్పించిన సీపీఎం నల్లగొండ జిల్లా నేతలు

**నల్లగొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** అనారోగ్యంతో ఢిల్లీలోని ఎయిమ్స్ హాస్పిటల్‌లో మృతి చెందిన సీపీఎం అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి పార్థీవ దేహానికి శుక్రవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డితో పాటు సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి జోహార్లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మరణం అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికే కాకుండా ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకరణ మతన్మాద విధానాలతో సమస్యలకు గురి అవుతున్న భారత ప్రజానీకానికి తీరని లోటు అన్నారు. కష్టజీవులు, కార్మికులు, కర్షకులు వ్యవసాయ కార్మికులు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, మైనార్టీల సమస్యలపై నిరంతరం నిలబడి పోరాడిన దీశాలి అని కొనియాడారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని కుటుంబ సభ్యులతో పంచుకున్నారు. వారి మృతికి సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ, నల్లగొండ జిల్లా కమిటీ సంతాపం తెలియజేస్తుందని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని తెలియజేశారు. వారి ఆశయ సాధన కోసం యావత్ పార్టీ కృషి చేస్తుందని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఏచూరి మరణం సీపీఎం పార్టీని పూర్తి దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలిపారు.



## గణేషుని వద్ద మాజీ జడ్పీటిసి మాద దంపతుల పూజలు

కట్టంగూర్, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త



మండలకేంద్రమైన కట్టంగూర్‌లోని అంబేద్కర్‌నగర్‌లో శుక్రవారం రాత్రి ఏర్పాటుచేసిన గణేషుని విగ్రహం వద్ద మాజీ జడ్పీటిసి మాద పద్మ యాదగిరి ప్రత్యేక పూజలను నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాద యాదగిరి మాట్లాడుతూ గణేషుని ఆశీస్సు లతో మండలమంతా సుబిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా కాలనీవాసులు మాద యాదగిరి దంపతులను, ఇతర పార్టీ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు ఐతగోని యూస్ఫ్‌నర్సింహగౌడ్, గట్టిగొర్ల సత్తయ్య, గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్య గౌడ్, మాజీ సింగిల్‌విండో డైరెక్టర్ నిమ్మల సత్యనారాయణగౌడ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మేడి ఇద్దయ్య, మిట్టపల్లి శివశంకర్, గోశిక అంజి కుమార్, గుండు పరమేష్‌గౌడ్, బుచ్చాల వెంకన్న, మర్రి రాజరత్నం, యర్కల శేఖర్‌గౌడ్, సోమగాని రామకృష్ణగౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, ముక్కాముల శేఖర్, నాయకులు కానుగు శ్రీను, చెరుకు శ్రీను, ఐతగోని సైదులుగౌడ్, నిమ్మల ఉపేందర్, మేడి విజయ్, మైనం అంబేద్కర్, పాడిచేటి శ్రీకాంత్, పాడిచేటి జున్ను తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర బైకు దొంగల ముఠా అరెస్టు

కొండమల్లేపల్లి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:



అంతర్ రాష్ట్ర బైకు దొంగలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు స్థానిక ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి శుక్రవారం తెలిపారు. కొండమల్లేపల్లి పట్టణంలో ఇండ్ల ముందు పార్క్ చేసిన రెండు పల్సర్ బైకులను దొంగిలించి మాచర్లకు తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా శుక్రవారం ఉదయం పెండ్లిపాకల ఎక్స్‌రోడ్డు వద్ద అతనిని అదుపులోకీ తీసుకొని రెండు బైకులను స్వాధీన పరుచుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని అన్నారు. కేసును తక్కువ కాలంలో చేధించినందుకు ఎస్ఐ రామ్మూర్తిని, సిబ్బంది హేమ నాయక్, భాస్కర్‌లను దేవరకొండ డీఎస్పీ గంట గిరిబాబు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ్ అభినందించారు.

## ఓటర్ జాబితాపై అవగాహన

మద్దిరాల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:



ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం నాడు ఓటర్ జాబితా పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అమీన్ సింగ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీల వారీగా వార్డుల వారీగా ఓటర్లను నమోదు చేసి డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను అన్ని గ్రామపంచాయతీలలో, మండల పరిషత్ కార్యాలయంలో, తహసీల్దార్ కార్యాలయంలో ప్రచురించడం జరిగిందని ఓటర్లు తమ ఓటు చూసుకోవచ్చని తెలియజేశారు. అదేవిధగా గణేష్ నిమజ్జనం ఏర్పాటు, ప్రజాపాలన దినోత్సవం ఏర్పాటల్లల్లో పంచాయతీ కార్య దర్శులు గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్య నారాయణ రెడ్డి, ఎస్ఐ మెతుకు వీరన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలకు అందరూ కృషి చేయాలి

### ...మండలంలో ర్యాలీ

<u>*మునుగోడు,13సెప్టెంబర్,ప్రభాతవార్త:*</u>

గంజాయి రహిత జిల్లాగా ఏర్పాటు చేయాలని జల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి మహమ్మారిని నిర్మూలించాలని,స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో బెల్టు షాపులు నిర్వహించవద్దని మునుగోడు మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ , అంబేద్కర్ యువజన సంఘం, గరుడ యూత్ సంఘం ఆధ్వర్యంలో యువతే మన దేశ భవిత అనే కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మచ్చపోతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చండూరు సిఐ ఎ.వెంకట్ మాట్లాడుతూ గంజాయిని శాశ్వతంగా నిర్మూలించేందుకు యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలగోని సత్యం,ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కత్తుల రవీందర్,మాజీ



ఎంపిపి కర్నాటి స్వామి, మునుగోడు నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడినడ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,ప్రజా ప్రతినిధులు, మాజి సర్పంచులు,మాజి ఎంపిటిసిలు,వివిద యూత్ సంఘాలు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం గరుడ యూత్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మచ్చపోతుల శ్రీనివాస్ గీతమ్మ దంపతులు , సిఐ,ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజలోపాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# కిషోర బాలికలు రక్తహీనతను నివారించుకోవాలి

### ..సిడిపివో లావ్యణ్యకుమారి

<u>*చండూరు,13సెప్టెంబర్,ప్రభాతవార్త:*</u>

కిషోర బాలికలు రక్తహీనతను నివారించుకోవడానికి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ లావణ్యకుమారి అన్నారు.చండూరు మున్సిపల్‌లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ లావణ్యకుమారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కిషోర బాలికలు రక్తహీనతను నివారించుకునే విదంగా ఆకుకూరలు,పండ్లు,పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు.18 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహాలు చేసుకోవాలని ,బాల్యవివాహాలు చేసుకోవద్దని అన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే పోషకాహారాన్ని మహిళలు సద్వినియోగం చేసు కోవాలని అన్నారు. తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు, ఆకు కూరలు పండ్లు పిండిపదార్థాలు ఉండేలా చూసుకుంటే ఐరన్ లోపం నివారించవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎం.సుజాత,



జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాద్యాయురాలు ఎడ్ల భిక్షం,వాసంతి,ఎన్జీవో అశ్రిత, ధనమ్మ, అంగన్వాడీ టీచర్లు కేదారి, జగదీశ్వరి, అనంతుల సునీత,రాపోలు సునీత, విజయనిర్మల,అస్మబేగం, ఏఎన్ఎంలు మంగమ్మ, సౌజన్య, మెహబూబి, ఆయాలు,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆర్‌బిఎస్‌కె ఆరోగ్య పరిశీలన

<u>*చింతపల్లి,13సెప్టెంబర్,ప్రభాతవార్త:*</u>



చింతపల్లి మండల పరిధిలోని కురంపల్లి జిల్లా పరిసత్ ఉన్నత పాఠశాలో రాష్ట్రీయ బాలల స్వస్త కార్యక్రమ్ మర్రిగూడ టీం 1 ద్వారా ఉచిత కంటి పరీక్షలు , వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కె మెడికల్ ఆఫీసర్ డాక్టర్లు దయానంద్ , హరిప్రియ విద్యార్థులకు ఆరోగ్య ,కంటి పరీక్షలు చేసి అవసరమైన మందులను అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్స్ మాట్లాడుతూ ఆర్‌బిఎస్‌కె ద్వారా సంవత్సరానికి ఒక్కసారి పాఠశాలల్లో ,రెండు సార్లు అంగన్వాడీ సెంటర్లలో విద్యార్థులకు ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. పుట్టుకతో వచ్చే లోపాలు,మానసిక వైకల్యం,హార్ట్ సమస్యలతోపాటు ఇతర ఆరోగ్య సమస్యలకు వైద్యం అందిస్తామన్నారు. సమస్య తీవ్రమయితే మెరుగైన వైద్యం కోసం వారి వాహనంలో తీసుకెళ్లి వైద్యం అందిస్తామని అన్నారు.చింతపల్లి జెడ్పీహెచ్ఎస్‌లోని 6వ తరగతి విద్యార్థిని అనితకు ఉచితంగా హార్ట్ ఆపరేషన్ చేసినట్లు తెలిపారు.ఈ సౌకర్యాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని అన్నారు.నీ కార్యక్రమంలో పిఎంఓఓ ఉమా, ఫార్మసిస్ట్ ప్రవళిక ఎఎన్ఎం సరోజ, వైద్య సిబ్బంది, పాఠశాల ప్రధానోపాద్యాఉలు పద్మచారి, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.


# సాయుధ పోరాటాన్ని స్మరించుకుందాం

### ..ఉజ్జిని యాదగిరిరావు

**చింతపల్లి,13సెప్టెంబర్,ప్రభాతవార్త:** భూమికోసం ,భుక్తి కోసం తెలంగాణ విముక్తికోసం సాగిన రైతాంగ సాయుధ పోరాటంలో అసువులుబాసిన అమరుల త్యాగాలను స్మరించుకోవడం కోసం సాగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం మునుగోడు మాజి ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు కోరారు.శుక్రవారం మండల కేంద్రంలోని కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో సిపిఐ మండల కమిటి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన మండల పరిధిలో అసువులుబాసిన అమరవీరులను స్మరించుకోవడం జరుగుతుందని ,అందులో భాగంగా అమరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరుగుతుందని, ,గ్రామ గ్రామాన అమరుల స్థూపాలకు తోరణాలు,పూలమాలలతో అలంకరించాలని అన్నారు. తిరుమలాపురంలో ఈ యాత్ర ప్రారంభం అయి ఘడియ గౌరారం గ్రామంలో ముగుస్తుందని ,కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు ఈ వారోత్సవాలను జయప్రదం చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.అర్హులైన రైతులందరికీ షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ,పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి దేవరకొండ ,మునుగోడు నియోజకవర్గాలకు సాగు తాగునీరు అందించాలని అన్నారు.భవిష్యత్తులో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాలలో అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని సిపిఐకి మద్దతుగా నిలబడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య,పార్టీ సీనియర్ నాయకులు ఉజ్జిని యుగందర్ రావు, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావు, కార్యవర్గ సభ్యులు బుచ్చయ్య,శేఖరాచారి, వెంకటయ్య, వీరయ్య, నరసింహ, శ్రీశైలం, జితేంద్ర, పెద్దయ్య,ఎల్లయ్య,వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు వార్త



# ఉత్తమ ఉపాధ్యాయుడు ఎస్‌కె రంజాన్‌కు ఘన సన్మానం

<u>*నాంపల్లి,13సెప్టెంబర్,ప్రభాతవార్త:*</u>



జిల్లా ఉత్తమ ఉపాద్యాయులుగా సెంబర్ 5న అవార్డు పొందిన స్కూల్ అసిస్టెంట్ ,భౌతిక శాస్త్రం ఉపాద్యాయుడు ఎస్‌కె.రంజాన్‌ను నాంపల్లి మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాద్యాయులు, విద్యార్థులు శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి కె.మల్లిఖార్జునరావు పాల్గొని మాట్లాడుతూ రంజాన్ చేసిన సేవలను కొనియాడారు.ఆయనను ఉపాద్యాయులు ఆదర్శంగా తీసుకొని పాఠశాల అభివృద్ధికి కృషి చేసి పాఠశాలను ఉన్నత స్థానంలో నిలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఎన్.యుగేందర్, జింకల సత్యనారాయణ, మృదుల, నాన్సీ, కె.అరుణ్ కుమార్, యాదగిరి ,ఫాతిమా, ఫిజికల్ డైరెక్టర్ నిర్మల, పాల్గొన్నారు.

# ఇరువురి కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ,ఆర్థికసహాయం

<u>*కట్టంగూర్, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త*</u>



మండలంలోని కలిమెరకు చెందిన ఇరువురు కుటుంబాలను శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. కలిమెరకు చెందిన చొల్లేటి జయమ్మ మృతిచెందగా ఆమె కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన చింతల సంతోష మృతిచెందడంతో మృతదేహంపై పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించి కుటుంబసభ్యులను ఓదార్చి రూ.పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే వీరేశం వెంట కట్టంగూర్ మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మేడి ఇద్దయ్య,మిట్టపల్లి శివ శంకర్, మర్రి రాజరత్నం, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పిన్నపురెడ్డి మధురెడ్డి, వేముల సత్యనారాయణ, వెంకటాచారి,కట్ట బాలు, అయ్యన్న, శంకర్,వెంకన్న, హనుమంతు తదితరులు ఉన్నారు.

# సీతారాం ఏచూరికి ఘననివాళులు

<u>*కట్టంగూర్, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త*</u>



స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో దివంగత సిపిఎం నేత కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘనంగా నివాళు లర్పించారు. ఈసంద ర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు మాట్లాడుతూ సిపిఎం అగ్రనేత సీతారాం ఏచూరి మృతికి తీరని లోటని, ఆయన పేదల కోసం ఎన్నో ప్రజాపోరాటాలు చేసిన మహనీయుడున్నారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు దండెంపల్లి నర్సింహ, ముస్కు రవీందర్, యన్నమల్ల ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్‌రావు అరెస్టు అప్రజాస్వామికం

## మాజీ ఎంపిటిసి సభ్యుడు కొయగూర నర్సింహ



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిటిసి సభ్యుడు కొయగూర నర్సింహగౌడ్ అన్నారు. ప్రశ్నించే గొంతుకలను అరెస్టు చేయడం దారుణమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్ళిన పది మంది ఎమ్మెల్యేలకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వేసిన సవాల్‌ను స్వీకరించక ఆయన ఇంటిపై రాడ్లు, కంకర రాళ్ళు, టమాట గుడ్లతో ఇల్లు ధ్వంసం చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అన్నారు. దాడి చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, అతని అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేయని పక్షంలో కమిషనరేట్ ముందు నిరసన తెలుపుతున్న హరీష్‌రావుతో పాటు ఇతర నాయకులను అరెస్టు చేయడమే కాకుండా దౌర్జన్యాన్ని ప్రదర్శించడం అప్రజాస్వామికం అన్నారు. గాంధీ తన అనుచరులను సహచర ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేయించడం విచారకరమన్నారు. ఇందిరమ్మ రాజ్యాంలో ఎమ్మెల్యేలకే రక్షణ లేకుంటే సామాన్యులకు ఎలా రక్షణ కల్పిస్తారని ప్రశ్నించారు. ఇకనైనా సిఎం రేవంత్‌రెడ్డి నాయకుల ఆగడాలను అరికట్టాలని లేని పక్షంలో ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని సూచించారు. కాంగ్రెస్ నాయకులు గుండాలు, రౌడీలుగా దాడులకు పాల్పడడాన్ని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

# సీతారం ఏచూరి సేవలు మరువలేనివి

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:*



వామపక్ష, లౌకిక పార్టీలతో కలిసి ప్రజా ఉద్యమకారుడిగా, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా సేవలందించిన సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారం ఏచూరి సేవలు మరువలేనివని ఆపార్టీ జిల్లా కమిటి సభ్యులు జిట్టనగేష్, మల్లం మహేష్ పేర్కొన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఏచూరి సంతాప సభను నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ విద్యార్థి దశ నుంచే రాజకీయ ప్రవేశం చేసిన ఏచూరి, జెఎన్‌యు నాయకుడిగా, సిపిఎం కేంద్ర కమిటి సభ్యులుగా పొలిట్ బ్యూరో సభ్యుడిగా, జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి దేశ రాజకీయాలో పార్టీలకతీతంగా గుర్తింపు తెచ్చుకున్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య తర్వాత తెలుగు రాష్ట్రాల నుండి దేశ రాజధాని ఢిల్లీస్థాయిలో ప్రధాన భూమిక పోషించిన నేత ఏచూరి అని కొనియాడారు. మంచి రాజకీయ మేధావిని దేశం కోల్పోయిందని ఏచూరి ఆశయ సాధన కోసం నేటి యువత కృషి చేయడమే ప్రధాన కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నెల్లికంఠ నర్సింహ, అరూరి శంభయ్య, పంది నరేష్, నాతి వెంకటరామయ్య, దేశబోయిన నర్సింహ, సుర్కంటి బుచ్చిరెడ్డి, మామిడి రాములు, పోలగోని సత్తయ్య, చిర్రబోయిన లింగయ్య, అరూరి నరసింహ, దుర్గయ్య, గడ్డం చంద్రారెడ్డి, బిఎస్‌పి నాయకులు గ్యార శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ గోపి ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

*కేతేపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రాచకొండ గోపి ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల ఇంచార్జి జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణగౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న ముఖ్య అతిధులుగా పాల్గొనడం జరిగింది. శివకృష్ణగౌడ్ మాట్లాడుతూ కేతేపల్లి మండలంలో 16 గ్రామపంచాయతీలో 35 బూతులలో బూతుకు 200 సభ్యత్వాల చొప్పున ప్రతి బూతులు మండల కేంద్రంలో చేయగలరు. ఈ సభ్యత్వ మండల కన్వీనర్ వేణుగోపాల్‌రెడ్డి కోకన్వీనర్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కత్కోజు ఉపేంద్ర చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు మధుకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు అయితగోని అనిత, నర్సింహచారి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చినేని జానీ, మండల ప్రధాన కార్యదర్శులు బెజవాడ సతీష్, పిట్టల వెంకట్, యువ మోర్చా అధ్యక్షులు జటంగి సైదులు, ఓబిసి మోర్చా అధ్యక్షులు పగిల్ల దామోదర్, మహిళా మోర్చా అధ్యక్షులు పద్మ, సోషల్ మీడియా కన్వీనర్ సాయిరాం, మండల ఉపాధ్యక్షులు నాగయ్య, బొల్క చంటి, పొడి చిట్టిరవి, ఆలకుంట్ల గోవింద్, విరబోయిన శివ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మృతికి మండల కమిటి సంతాపం

*కేతేపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలంలోని సిపిఐ ఎం పార్టీ కార్యాలయంలో ప్రపంచ మేధావి సిపిఎం పార్టీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారం ఏచూరి మృతికి కేతేపల్లి మండల కమిటి సంతాపం ప్రకటించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చినవెంకన్న మాట్లాడుతూ మార్క్సిజం పట్ల అపారమైన పట్టున్నటువంటి గొప్ప సైతానికవేత్త సీతారం ఏచూరి ఆయన మృతి ఈ దేశానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్థు మారయ్య, సీనియర్ నాయకులు లక్కపాక రాజు, రైతు సంఘం జిల్లా నాయకులు కోట లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చౌగోని నాగయ్య, గుండగాని శ్రీను, కెవిపిఎస్ మండల కార్యదర్శి వంగూరి వెంకన్న, మండల నాయకులు పెరిక మల్లయ్య, నీలం సైదులు, వీరబోయిన సవుడయ్య పాల్గొన్నారు.

# మాజి ఎంపిటిసి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*

మండలంలోని చిన్నతుమ్మలగూడెం గ్రామం మాజి ఎంపిటిసి ఉంద్ర భాగ్యమ్మ , స్వర్ణగిరి దేవాలయాల నిర్మాణకర్త ఉంద్ర లింగారెడ్డి కుటుంబ సభ్యులను శుక్రవారం నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం వారి నివాసంలో పరామర్శించారు.ఇటీవలి లింగారెడ్డి మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందారు.ఎమ్మెల్యే వేముల వీరేశం ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన వెంట దూదిమెట్ల సత్తయ్య, బండ సాగర్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, జెరిపోతుల భరత్, పుల్లెంల అచ్చాలు గౌడ్, రాజు, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, స్థానిక నాయకులు, కార్యకర్తలు తాజా మాజి ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.






# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎంపిపి

*నకిరేకల్ 13 ప్రభాతవార్త*



నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలోని వెటర్నటీ హాస్పటల్ వద్ద నెలకొల్పిన గణపయ్య సన్నిధిలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం అన్నదాతలను శాలువాలతో మాజీ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు దంపతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అన్నదాతలు, భక్తజన మండలి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్‌ఓసి అందజేత

*నకిరేకల్ 13 ప్రభాతవార్త*



నకిరేకల్ పట్టణానికి చెందిన కొండ భిక్షమమ్మ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 2 లక్షల 50 వేల రూపాయల ఎల్‌ఓసిని శుక్రవారం కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వేముల వీరేశం అందజేశారు. నకిరేకల్ మున్సిపాలిటీకి చెందిన చల్ల వీరయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, సాయికొండ వెంకన్న, కదిరి రమేష్ పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13:** సీపీఎం అఖిల భారత కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ పూర్వ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఏచూరి సీతారాం చిత్రపటానికి శుక్రవారం హాలియాలో ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 1974లో ఎస్ఎఫ్ఐలో చేరిన సీతారాం ఏచూరి ఏఎన్‌యూలో చేరి యూనివర్సిటీ సమస్యలపై పోరాడారన్నారు. విద్యార్థి సంఘంలో పని చేస్తున్న సమయంలో అనేక ఉద్యమాలు, పోరాటాల గురించి అధ్యయనం చేస్తూనే ప్రపంచ దేశాలలో కమ్యూనిస్ట్, కార్మిక ఉద్యమాలకు అండగా నిలిచారన్నారు. దేశంలో అణగారిన వర్గాలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, సామాజిక తరగతుల హక్కులకై అలుపెరగని ఉద్యమాలు చేశారని కొనియాడారు. అయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు అవుతా సైదులు, రెవల్లి వెంకటేశం, ఐద్వ జిల్లా నాయకులు దనమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్, నియోజకవర్గ కార్యదర్శి కోరే రమేష్, సాయి, చందు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు

నల్లగొండ, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:
బీసీల దళపతి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు టైగర్ ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శివాజీ నగర్ సెంటర్, బీసీ బాలుర కళాశాల హాస్టల్‌లో కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరి నారాయణ యాదవ్‌లు మాట్లాడుతూ ఆర్ కృష్ణయ్య గత 50 సంవత్సరాల నుంచి బీసీల కోసం అన్ని కులాల విదా ్యర్థుల కోసం, నిరుద్యోగుల కోసం అవిశ్రాంత పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. పోరాటాల ఫలితంగా దాదాపు రెండు వేల జీవోలు విడుదల అయ్యాయని అందులో భాగంగా విద్యార్థులకు ఫీజు రియంబర్స్ పథకం, గురుకుల పాఠశాలలు, హాస్టల్స్ నిరుద్యోగులకు కోచింగ్‌లు ఉదో ్యగ నోటిఫికేషన్లు తదితర వాటిని సాధించారని వారు పేర్కొన్నారు. స్థానిక సంస్థలో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కూడా సాధించారని అన్నారు. ప్రస్తుతం 42శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఎనలేని పోరాటాలు చేస్తున్నారని అతి తొందరలోనే బీసీల కల నెరవేరు



తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి అల్లివేణు యాదవ్, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ ్యక్షులు చొల్లేటి లక్ష్మణాచారి, రజక సంఘం జిల్లా కార్యదర్శి యాదగిరి, గౌడ సంఘం జిల్లా కార్యదర్శి వీరమల్ల నాగరాజు గౌడ్, టీఆర్ఎస్ నాకులు వీరమల్ల భాస్కర్,బీసీ సంఘం ఉపాధ్యాక్షులు ఒకతట్ల వెంకన్న యాదవ్, విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం రమేష్ యాదవ్, బీసీ సంఘం కార్యదర్శి మోదాల శ్రీనివాస్ యాదవ్, సదరు ఉత్స వ కార్యదర్శి చిరబోయిన వెంకన్న యాదవ్, పున్నా వీరేశం, కొండారపు నవీన్‌నాయుడు, గంట రిష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గణేషులవద్ద ఎమ్మెల్యే వేముల వీరేశం పూజలు

### పట్టణంలో కలియతిరిగిన ఎమ్మెల్యే



**కట్టంగూర్, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త** మండలకేంద్రమైన కట్టంగూర్‌లో శుక్రవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పర్యటించారు. ఈసంద ర్భంగా మండలకేంద్రంలో ప్రతిష్ఠించిన గణేషుల వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించి,ఆయా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారం భించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలని, దైవచింతన,ఆధ్యాత్మిక చింతనతేనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశాన్ని గణేష్ కమిటీలు శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో కట్టంగూర్ మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్,మాజీ ఎంపిటిసిలు ఐతగోని ఝాన్సీ నర్సింహగౌడ్, గట్టిగొర్ల సత్తయ్య,గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్యగౌడ్, మాజీ సింగిల్‌విండో డైరెక్టర్ నిమ్మల సత్యనారాయణగౌడ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మేడి ఇద్దయ్య,మిట్టపల్లి శివశంకర్,గుండు పరమేష్‌గౌడ్, బుచ్చాల వెంకన్న, మర్రి రాజరత్నం,యర్కల శశిధర్‌గౌడ్, సోమగాని రామకృష్ణగౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, ముక్కాముల శేఖర్, నాయకులు ఊట్కూరి శ్రీను,కానుగు శ్రీను,చెరుకు శ్రీను, ఐతగోని సైదులుగౌడ్,నిమ్మల ఉపేందర్, కాడింగు శంకర్, చెవుగోని వెంకన్నగౌడ్, మేడి విజయ్,కొంపెల్లి సైదులు,భూపతి మధు, ఈసం లింగయ్య, గుండు శేఖర్,పొడిచేటి శ్రీకాంత్,పొడిచేటి జున్ను తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త



## బీఆర్ నేతల అరెస్టు

### - ప్రజాపాలన ముసుగులో నియంత పాలన



**నల్లగొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** ప్రజాపాలన ముసుగులో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ నియంత పాలన చేస్తుందని పలువురు బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు పిలుపు మేరకు ఆందోళన చేపటి ్టన బీఆర్ఎస్ నాయకులను నల్లగొండ పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున ముందస్తు అరెస్టు చేశారు. అక్రమ అరెస్టుల, నిర్భందాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని, ఎంత అణిచి వేయాలని చూసిన ఉప్పెనలా లేస్తామని, ప్రభుత్వ మోసాలను ప్రజా క్షేత్రంలో ఎండ గడుతామన్నారు. పోలీసుల అరెస్టు చేసిన వారిలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, భవాని గణేష్, కోఆప్షన్ నెంబర్ జమాల్ ఖాద్రి హౌస్ అరెస్టు చేసిన వారిలో బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షులు శరణ్యరెడ్డి ఉన్నారు.

## పలువురి కుటుంబాలకు ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

కట్టంగూర్, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త



మండలకేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పర్యటించి పలువురి కుటుంబాలను పరా మర్శించారు. తొలుత మండలకేంద్రానికి చెందిన మాజీ జడ్పీటిసి, టిపిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండటంతో ఆయన పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మండలంలోని మును కుంట్లకు చెందిన టిటిడిపి రాష్ట్ర నాయకులు నూకల శ్రీధర్‌రెడ్డి మాతృమూర్తి మృతిచెందడంతో శ్రీధర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. వీరి వెంట కట్టంగూర్ మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్,మాజీ ఎంపిటిసిలు ఐతగోని ఝాన్సీ నర్సింహ గౌడ్, గట్టిగొర్ల సత్తయ్య,నాయకులు మేడి ఇద్దయ్య, మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, ముక్కాముల శేఖర్,పిన్నపురెడ్డి మధురెడ్డి తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు

**కట్టంగూర్, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త**



హైద్రాబాద్‌లో జరిగే ధర్నాకు బిఆర్ఎస్ శ్రేణులు హాజరుకావాలని బిఆర్ఎస్ నేత హరీష్‌రావు ఇచ్చిన పిలుపునేపథ్యంలో బుధవారం అర్ధరాత్రి కట్టంగూర్ పోలీసులు మండలంలోని బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహగౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు, బిఆర్ఎస్ నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్,బెల్లి సుధాకర్, పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, పొన్న అంజయ్య,అంతటి శ్రీను, అంతటి రమేష్, కటికం రాజు,చౌగోని గౌతమ్ తదితరులు ఉన్నారు.

## జాతీయ సాహస శిబిరానికి వాలంటీర్ల ఎంపిక

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త
విద్యతోపాటు సామాజిక సేవ చేసేందుకు ఎన్ఎస్ఎస్ చక్కటి వేదిక అని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా॥ మద్దిలేటి అన్నారు.అక్టోబర్ 22 నుండి 31 వరకు భారత ప్రభుత్వ క్రీడలు యువజనుల సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ధర్మశాలలో నిర్వహించనున్న జాతీయ సాహస శిబిరం -2024కు ఉమ్మడి జిల్లాల నుండి అర్హులైన వివిధ అంశాలలో ప్రతిభ చూపిన వాలవటీర్లను ఎంపిక చేశారు.ఫిజికల్ ఫిట్నెస్, భాషా పరిజ్ఞానం , కమ్యూనికేషన్స్, స్కిల్స్, సాంస్కృతిక అంశాల్లో ఇంటర్వూలు నిర్వహించి 10 మందిని ఎంపిక చేశారు.ఎంపికైన విద్యార్థులను యునివర్సిటి రిజిస్ట్రార్ అలువాల రవి, ఓఎస్‌డి కొప్పుల అంజిరెడ్డిలు అభినందించారు.ఎంపికైన వాలంటీర్లు




బి.శంకర్ , ఎం.నిరంజన్, ఎస్.నాగార్జున, బి.శ్యాంసుందర్, ఏ.వెంకటేశ్, పి.రవళి, జే.సంధ్య, ఎల్.ప్రతిభ, ఆర్.కళ్యాణి, బి.స్వాతి.కార్యక్రమంలో పిఓలు స్రవంతి, హరిత, జ్యోతి, మేనేశ్వరి, షేక్ సుల్తానా, ఆనంద్, వీరస్వామి, రవి, శేఖర్, ఎన్ఎస్ఎస్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## బత్తిని మృతి పట్ల సంతాపం తెలిపిన రేగట్టె

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మండలంలోని చిప్పలపల్లి గ్రామానికి చెందిన బత్తిని నర్సింహ్మ అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు మాజి గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి.మాజి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలిపారు.

## నర్సింహ్మ మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మండలం లోని చిప్పలపల్లి గ్రామానికి చెందిన బత్తిని నరసింహ అనారోగ్యంతో అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య శుక్రవారం ఆయన పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ సాగర్ రెడ్డి, మాజి సర్పంచ్ జీడికల్, మాజి ఉపసర్పంచ్ రాంబాబు, బండ అంజిరెడ్డి, సైదులు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నైజాం నుండి తెలంగాణను విముక్తి చేసింది కమ్యూనిస్టులే

*తిరుమలగిరి 13 ప్రభాతవార్త*

తెలంగాణలో నైజాం నిరంకుశ పాలన నుండి విముక్తి చేసి కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవాలలో భాగంగా కళాజాత తొండ గ్రామానికి చేరుకుంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులే ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని చెప్పారు. నేడు బిజెపి పార్టీ చరిత్రను వక్రీకరించి అబాస్‌పాలు చేస్తున్నాయని నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ రైతాంగాన్ని సాయుధ పోరాటంతో ప్రజలను కాపాడిందని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలో తిరుమలగిరి, నాగారం, మద్దిరాల జాత ఊరూర కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లముల యాదగిరి, కంబాల శీను, మాండవ వెంకటేశ్వర్లు, బద్దం కృష్ణారెడ్డి, గుండు వెంకటేశ్వర్లు, మల్లేశ్వరి, జిల్లా మహిళ సంఘం అధ్యక్షురాలు కోటమ్మ, తిరుమలగిరి మండల కార్యదర్శి ఫయాజ్, తుంగతుర్తి మండల కార్యదర్శి



పాల్వాయి పున్నయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, తొండ గ్రామ కార్యదర్శి కనుక అశోక్, వ్యవసాయ సంఘం మండల కార్యదర్శి కొమురెల్లి, వ్యవసాయ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇక్బాల్, రాజారాం, రామస్వామి, సత్తయ్య, ఉప్పలయ్య, వాడపల్లి అశోక్, ముత్యాల యాకస్వామి, నాగులగాని మల్లయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి జంపాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలంతా ముసాయిదా ఫొటో ఓటర్ల జాబితాలను చూడాలి

### - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

*మేళ్లచెరువు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల ముసాయిదా ఫొటో ఓటర్ల జాబితాలను బహిరంగంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ నేడు మండలంలోని 14 గ్రామ పంచాయితీలలో ముసాయిదా ఫొటో ఓటర్ల జాబితాలను బహిరంగంగా ప్రదర్శించామని ప్రజలంతా పరిశీలించుకొని ఏమైనా తప్పులు, అభ్యంతరాలు ఉంటే వెంటనే గ్రామ పంచాయితీలో దరఖాస్తు ద్వారా తెలియజేయాలని కోరారు. 1.మేళ్లచెరువు గ్రామ పంచాయితీలో 10,432 ఓటర్లు, 2.వెంకట రామాపురం 629 ఓటర్లు, 3.ఎర్రగట్టుతండా 523 ఓటరు ్ల, 4వేపలమాదారం 2,294 ఓటర్లు, 5.వెల్లటూరు 2,238 ఓటర్లు, 6.హేమ్లతండా 15,033 ఓటర్లు, 7.కప్పలకుంటతండా 1466 ఓటరు ్ల, 8.మంగలికుంటతండా 357 ఓటర్లు, 9. కందిబండ 3,561 ఓటర్లు, 10.నల్లబం డగూడెం 508 ఓటర్లు, 11.రేవూరు 2,856 ఓటర్లు, 12.రామాపురం 4,835 ఓటర్లు, 13.యతిరాజపురం తండా 900 ఓటర్లు, 14.రామాంజనేయతండా 43 3 ఓటరు ్ల, 15.జగ్గుతండా 968 ఓటర్లు, 16.దుబ్బతండా 231 ఓటర్లు జాబితాలను బహిరంగంగా ప్రదర్శించామని తెలిపారు. మండలంలో 14



గ్రామ పంచాయి తీలు ఉన్నాయని, కొత్తగా జగ్గుతండా, దుబ్బతండా రెండు గ్రామ పంచాయితీలను ఏర్పాట్లు చేసినట్లుగా ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయని, మండలంలో 16 గ్రామ పంచాయితీలకు ఎన్నికలు జరుగుతాయని, 152 వార్డులు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపివో తిరునగరు గోపి, కార్యదర్శులు అబ్దుల్ ఫరీద్, పవన్‌కుమార్, మోసిన్, గురవారెడ్డి, ఉపేందర్, నాగే ద్రబాబు, నాగలక్ష్మి, రామకృష ; వెంకటేశ్వర్లు, రషీద్, వెంకటేశ్వర్లు, శ్యాంకుమార్, దీప్తి, రాజశేఖర్‌రెడ్డి తో పాటు అన్ని గ్రామ పంచాయితీల సిబ్బంది, మండల పరిషత్ సిబ ్బంది పాల్గొన్నారు.

# సందర్శకులకు దివ్యానుభూతిని కలిగిస్తున్న బుద్ధవనం

### హార్ట్ ఫుల్‌నెస్ మార్గదర్శి దాజి కమలేష్ పటేల్

*నాగార్జునసాగర్ 13 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధవనం ఒక అద్భుత బౌద్ధ వారసత్వ ప్రదర్శనశాలయని అంతర్జాతీయ హార్ట్ ఫుల్ నెస్ మార్గదర్శి దాజి కమలేష్ పటేల్ అన్నారు. శుక్రవారం నాడు నాగార్జునసాగర్‌లోని హార్ట్ ఫుల్ నెస్ (రామచంద్ర మిషన్) కేంద్రాన్ని సందర్శించిన అనంతరం తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి ఆహ్వానంపై దాజి బుద్ధవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధవనంలోని మహాస్థూపం లోపల బుద్ధుని పరమ పవిత్రమైన దాతు పేటికలను బౌద్ధాలయాన్ని సందర్శించారు. బుద్ధవనంలోని ప్రధాన ఆకర్షణలైన బుద్ధ చరితవనం, జాతకవనం, ధ్యానవనం, 27 అడుగుల శ్రీలంక అవకన బుద్ధ ప్రతిమ, స్తూప వనాల గురించి ఆయనకు బుద్ధవనం



బుద్దిస్ట్ ఎక్స్‌ర్ట్ కన్సల్టెంట్ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి వివరించారు. మహాస్తూపం చుట్టూ ఉన్న శిలాఫలకాలలోని బుద్ధుని జీవిత ఘట్టాలు ఆయన సంచరించిన ప్రదేశాలు, బౌద్ధానికి చేయూతనిచ్చిన పోషకులు,



జాతక కథలు ఇంకా 1700 సంవత్సరాల తరువాత మళ్లీ జీవనం పోసుకున్న అమరావతి శిల్పకళ ప్రాశస్త్యంపై శివనాగిరెడ్డి శ్రీబాజికి వివరించగా ఎంతో ఆసక్తిగా విన్నారు. బుద్ధవనం ఏర్పాటు చేసిన నేపథ్యాన్ని బౌద్ధ వారసత్వ విలువలను ఈ తరానికి అందించాలన్న ప్రభుత్వ ఉద్దేశాన్ని ఆచార్య నాగార్జునని తాత్విక చింతనను వ్యాపింప చేయటానికి తీసుకుంటున్న చర్యలను బుద్ధవనం ప్రత్యేక అధికారి మరియు తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అయిన ప్రకాశ్‌రెడ్డి ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో జన్కో సిఎం రోనాల్డ్ రోస్, ఆరోగ్యశ్రీ సిఈఓ డాక్టర్ విశాలాక్షి, మాజీ సేద్యపు నీటి వనరుల సంస్థ చైర్మెన్ ప్రకాష్, బయోజెన్ కేర్ డైరెక్టర్ పార్ధసారథి, బుద్ధవనం అధికారి సుధన్‌రెడ్డి, మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్ రాజు, బుద్ధవనం డిజైన్ ఇన్‌చార్జి శ్యాంసుందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటరుల జాబితా విడుదల

*భువనగిరి ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీల వారీగా ఓటరు ముసాయిదా జాబితా విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శుక్రవారం ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయడం జరిగిందని, గ్రామ పంచాయతీలు, ఎంపీడీవో కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్‌లో జాబితాలను ప్రదర్శించడం జరిగిందని, ఓటరు ముసాయిదా జాబితాపై రేపటి నుంచి ఈనెల 21 వరకు అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, 26వ తేదీన వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితాల సవరణపై ఈనెల 18వ తేదీన జిల్లాస్థాయిలో, 19వ తేదీన మండల స్థాయిలో రాజకీయ పార్టీలలో సమావేశాలు ఏర్పాటు చేసి వారి సూచనలు, సలహాలు తీసుకోవడం జరుగుతుందని, 28వ తేదీన తుది ఓటరు జాబితా విడుదల చచేయడం జరుగుతుందన్నారు.

# ఏచూరి మరణం కమ్యూనిస్టులకు తీరని లోటు

*గుండాల ప్రభాతవార్త:*

బిప్లవ వీరుని నిర్జీవ శరీరం సైతం ప్రజా శ్రేయస్సు కొరకు అంకితం అవ్వడం గర్వకారణం అని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. గురువారం రాత్రిపూట సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్ర పటానికి గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, ఎండి.ఖలీల్, మల్లెబోయిన బాలయ్య, పోతరబోయిన అంజయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటె తెలపండి

*మోటకొండూర్ ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌ను అనుసరించి గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నిక కొరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితా అన్ని గ్రామ పంచాయతీలలో, మండల ప్రజా పరిషత్ కార్యాలయ నోటీసు బోర్డులపై ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఇందిర తెలిపారు. ఓటర్ల జాబితా విషయంలో ఏమైనా అభ్యంతరములు ఉంటే రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌లో తెలిపిన విధంగా ఈనెల 14 నుండి 21వ తేదీ వరకు మోటకొండూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలియజేయాలని కోరారు.

# జిట్టా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణరెడ్డి విగ్రహాన్ని భువనగిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరుతూ ఆయన అభిమానులు శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసిన సేవలను వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు. అలాగే గత శుక్రవారం జిట్టా అంత్యక్రియల సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సైతం భువనగిరి జిల్లా కేంద్రంలో జిట్టా బాలకృష్ణరెడ్డి విగ్రహం ఏర్పాటుకు సానుకూలత వ్యక్తం చేసినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఏదైనా ఒక చౌరస్తాలో జిట్టా బాలకృష్ణరెడ్డి విగ్రహం ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిట్టా విగ్రహా ఏర్పాటు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# అరెస్టులతో బీఆర్ఎస్ నాయకులను భయపెట్టలేరు

*ప్రభాతవార్త బొమ్మలరామారం:*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విఘాతం అని, అరెస్టులతో ప్రజా వ్యతిరేకతను అణచి వేయలేరని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పూలగాని వెంకటేశం గౌడ్ అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి మద్దతుగా హైదరాబాద్‌కు బయలుదేరుతున్న బీఆర్ఎస్ నాయకులను బొమ్మలరామారం పోలీస్ స్టేషన్‌కు తరలించడం దారుణం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించడం ఆంధ్ర పాలకుల పరిపాలన కంటే ఘోరంగా కనబడుతుందని ఆయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాజకీయ విమర్శలే తప్ప కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రాజకీయ దాడులకు పాల్పడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సంస్కృతిని తెలంగాణ రాష్ట్ర పరువును బజార్‌కీడుస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఎల్లకాలం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఉండదని, అధికారం ఎవరికి శాశ్వతం కాదని, బీఆర్ఎస్ అధికారం వచ్చాక కాంగ్రెస్ నాయకులకు వడ్డీతో చెల్లిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ గుదే బాల నరసింహ, బోనంకూర మల్లేశం, కట్ట శ్రీకాంత్ గౌడ్, సత్యనారాయణ, బండి మహేష్ గౌడ్, పాపిరెడ్డి భాను ప్రసాద్, కుక్కదువు ఉపేందర్, ఎలబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక సీమంతాలు

## సమతుల బలవర్ధక అహారంతోనే సంపూర్ణ అరోగ్యం..అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలి

### -మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*





సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్) ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలను అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని,చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన సమతుల అహారం తీసుకుంటే సంపూర్ణ అరోగ్యంగా ఉండవచ్చని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. అనంతరం పోషణ అభియాన్‌లో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో సీతారాంపురం సెక్టార్ వాసవీభవన్‌లో సిడిపిఓ మమతతో కలిసి జ్యోతిప్రజ్వాలన చేసి సామూహిక సీమంతాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణ కోసం గర్భిణీలు తగిన పౌష్టికాహారంతీసుకోవాలని, గర్భం దాల్చిన నాటి నుండి రెండు సంవత్సరాల వరకు నిర్ణయించిన మేరకు 1000 రోజుల సంరక్షణ చర్యలు పాటించాలని కోరారు.పోషకాహారం తీసుకొని, తగిన అరోగ్య సంరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం 15మంది గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్ తిరునగరు నాగలక్ష్మి, కౌన్సిలర్ చీదెళ్ల సత్యవేణిశ్రీనివాస్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు చిలిపిరెడ్డి పద్మ, లీలాకుమారి, సుశీల, నజీమాబేగం, రాధిక, వాణి, హేమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు విజయ, నజీమా, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

# వామపక్ష ఉద్యమాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం

### -సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*



వామపక్ష ఉద్యమాలతోనే ప్రజా సమస్యల పరిష్కారమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ సాయుధపోరాటవారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో నిర్వహించిన అమరవీరులస్మృతిలో భాగంగా దేవరకొండ రాములుస్తూపం వద్దకు భారీ ర్యాలీగా వెళ్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ అధ్వర్యంలో భూమి కొరకు,భుక్తి కొరకు,వెట్టిచాకిరీ విముక్తి కొరకు దున్నేవాడిదే భూమి అనే నినాదంతోనే నాటి తెలంగాణ సాయుధపోరాట వీరులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూంమొహియుద్దీన్‌లు ఇచ్చిన పిలుపు మేరకు పేదలకు 10లక్షల ఎకరాలు భూమిని పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీదన్నారు. దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, భీమిరెడ్డి నర్సింహ్మారెడ్డి, బొమ్మగాని ధర్మబిక్షం లాంటి ఎందరో పోరాటయోధులు తమ సర్వస్వం దారపోసి వారి బాటలో పయనించిన ఈ ప్రాంత కమ్యూనిస్టు యోధులుకామ్రేడ్ గడ్డం సత్యనారాయణ, రాయికింద హన్మయ్య, మద్దిరాల రాంరెడ్డి, వల్లబుదాసు వెంకులు, ఎండి జానులాంటి అనేక మంది యోధులు వారి పోరాటాలకుఅకర్షితులై నిర్వహించిన ప్రజా పోరాటాలను బిజెపి నాయకులు వక్రీకరించి హిందూ ముస్లీంల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.తెలంగాణ ప్రాంతంలో పాలించే పార్టీలు మారిన ప్రజల బతుకులు మారలేదని, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిర్వహించే వామపక్ష పార్టీల ప్రజా ఉద్యమాలకుబాసటగా నిలిచి ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శులు ఎండి సయ్యద్, దీరావత్ లింగానాయక్, సహాయకార్యదర్శి రామలింగం, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు వెంకన్న, దుర్గమ్మ, షమీమ్, పద్మ,శాంతి, వెంకటయ్య, ఉదయ్‌కుమార్, రాములు, మట్టయ్య,కోటయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ అరోగ్యం

*త్రిపురారం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*

చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన సమతుల అహారం తీసుకుంటే సంపూర్ణఅరోగ్యంగా ఉండవచ్చని మండల వైద్యాధికారి రమావత్ శంకర్‌నాయక్ అన్నారు. ఐసిడిఎస్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రీయ పోషణ మహోత్సవంలోభాగంగా శుక్రవారం త్రిపురారం మండలం కంపసాగర్ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో పోషకాహారం ప్రాముఖ్యత, రక్తహీనత అంశాలపై అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థినిలకు రక్త నమునాలు సేకరించి రక్తహీనత పరీక్షలను నిర్వహించి హెచ్‌బి శాతంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓమాతంగి వెంకటయ్య, ఐసిడిఎస్ పర్యవేక్షకులు గోపిశెట్టి మల్లేశ్వరి, ఎం.వెంకటమ్మ, విజయలక్ష్మి, పాఠశాల ప్రత్యేకాధికారిణి విజయలక్ష్మి, వైద్యఅరోగ్యసిబ్బంది పుట్టా గోపాల్‌రెడ్డి, వెంకటయ్య, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, అశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరు

*త్రిపురారం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*



ప్రజా పాలన ముసుగులో కాంగ్రెస్ ప్రభుత్వం అరంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గళమెత్తిన బిఆర్ఎస్ లాంటి ప్రతిపక్షాల గొంతు నొక్కలేరనిఎఎంసి మాజీ చైర్మన్ కామర్ల జానయ్య అన్నారు. హైద్రాబాద్‌లోని కొండాపూర్‌లో గల ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, అరికెపూడి గాంధీల వివాదం నేపధ్యంలో ఘటనను నిరసిస్తూ పార్టీ శ్రేణులు చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని అణచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా బిఆర్ఎస్ శ్రేణులను అక్రమంగా అరెస్టులు చేయడం శోచనీయమన్నారు. గురువారం అర్ధరాత్రి అరెస్ట్ చేసిన పార్టీ శ్రేణులను భేషరతుగా విడుదల చేయాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు అనుముల శ్యామ్‌సుందర్‌రెడ్డి, జంగిలి శ్రీనివాస్, బైరం కృష్ణ, జయ్యద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## విద్యార్థులకు కంటి చూపు నిర్ధారణ పరీక్షలు

### -ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*




అర్బీఎస్కే, ఎన్పిసిబిల అధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి చూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, డాక్టర్ నితిన్‌లు మాట్లాడుతూ విద్యార్థులలో చూపుసంబంధిత సమస్యలు నివారించేందుకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సెల్‌ఫోన్‌కి దూరంగా ఉంటూ సమతుల్య అహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అప్తమిక్ ఫీసర్ ఎం.వెంకటేశ్వర్లు, ఎఎన్ఎం విజయ, ఉపాధ్యాయులు కొర్ర కృష్ణకాంత్‌నాయక్, తావుర్యానాయక్, ఉపేందర్, ముంతాజ్‌బేగం, సంతోష్‌కుమార్, అనిత, జ్యోతి, ధనలక్ష్మి, సిహెచ్ అశ్విని, స్పందన, వెంకట్, రమణరెడ్డి, ధనమ్మ,విజయలక్ష్మి, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికి భేషరత్‌గా రుణమాఫీని వర్తింప చేయాలి: ఎఐకెఎఫ్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*

స్వామినాథ్ కమిషన్ సిఫారసుల మేరకు పంటలకు కనీస మద్దతు ధర కల్పించేందుకు అవసరమైన చట్టాన్ని రూపొందించడంతో పాటు, వ్యవసాయ ఉపకరణాలపైజీఎస్టీ ఎత్తివేసి, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింప చేయాలని అఖిలభారత రైతు సమైఖ్య(ఎఐకెఎఫ్)రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య డిమాండ్‌చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కమిటి అధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ 2022 విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలని, 50 ఏళ్ల నిండిన ప్రతి రైతుకు ప్రతినెల పదివేలుపెన్షన్ అందించాలని, అటవీహక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసి పోడుభూములు సాగు చేసుకుంటున్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలన్నారు.కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వడంతో పాటు, పంట రుణాలు, ప్రభుత్వ పథకాల వర్తింపు, రైతు భీమా పంట నష్టపరిహారం వర్తింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్‌డిబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు వస్కుల సైదమ్మ, ఎఐఎఫ్‌డిఎస్ జిల్లా అధ్యక్షులు పోతుగంటి కాశీ, రైతు సంఘంనాయకులు భరత్, కిరణ్, జ్యోతి, హరీష్, లింగమ్మ, ఎల్లమ్మ, కార్తీక్, ప్రశాంత్, ఇమ్మానియేల్, సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పంటల సంరక్షణకు యాజమాన్య పద్ధతులను పాటించాలి

### ..కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్తలు

మోతె,13సెప్టెంబర్,ప్రభాతవార్త:

పంటల సంరక్షణకు యాజమాన్య పద్ధతులను పాటించాలని కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు.శుక్రవారం మండలంలోని రాఘవపురం గ్రామంలో రైతులకు డ్రమ్ సీడర్ పద్ధతిలో పత్తి ,మిరప పంటల సంరక్షణకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ పద్ధతిలో పంటల చీడలు, తెగులు కాండంతొలుచు పురుగు వాడవలసిన రసాయన ఎరువులను వివరించారు.అదేవిదంగా గత వారంలో కురిసిన అధిక వర్షాలవల్ల పత్తి



మొదళ్లలో కుళ్లు రావడానికి ఆస్కారం ఉందని వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను, మిరప పంటలో తామరపురుగు నివారణకు పిచికారి చేయాల్సిన మందులను గురించి వివరించి పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త డి.ఆదర్శ్,యంగ్ ప్రొఫెషనల్ సంతోష్, రైతులు,వ్యవసాయ విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

మోతె,13సెప్టెంబర్,ప్రభాతవార్త:

బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడిని నిరసిస్తూ మాజి మంత్రి హరీష్‌రావును గురువారం పోలీసులు అరెస్టు చేయడంతో కోదాడ మాజి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపుమేరకు ఆందోళన చేపట్టిన బిఆర్ఎస్ నాయకులను గురువారం రాత్రి అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయినవారిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్‌రెడ్డి,పగడాల వెంకట్‌రెడ్డి,ఉపాధ్యక్షులు దేవుల నాయక్, జిల్లపల్లి ముత్తయ్య, నకిరేకంటి మల్లయ్య,ఆరె జాన్‌రెడ్డి, బొల్లం వెంకన్న, ఇండ్ల వెంకటేష్, బొర్ర సతీష్,సుధాకర్,సుందర్,నరేష్, పేరుమల వెంకన్న,తదితరులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయకుని నిమజ్జనం జరుపుకోవాలి

### తహసీల్దార్ శ్రీనివాస్‌రావు

నూతనకల్,13సెప్టెంబర్,ప్రభాతవార్త:



నవరాత్రులు ముగిసిన అనంతరం నిర్వహించే వినాయక నిమజ్జనాన్ని మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు,యూత్ సభ్యులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మండల తహసీల్దార్ శ్రీనివాసరావు కోరారు.శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పోలీస్ శాఖ,ఆరోగ్య సిబ్బంది ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి వారికి దిశానిర్ధేశం చేశారు.ఆయా గ్రామాలలో నిర్ధేశించిన చెరువులలోనే నిమజ్జనం చేసేవిదంగా చూడాలని,భక్త ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిటి వంశీరాజ్ ,ఏఎస్ఐ వెంకట్‌రెడ్డి, వైద్యాధికారి అశ్రితరెడ్డి,ఎంపివో శశికళ, ఆర్ఐ ప్రసాద్,పంచాయతీ కార్యదర్శులు శర్మ, శ్రీనాథ్,ఉమేష్; వెంకన్న, మధు, రమేష్,వెంకట్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

నూతనకల్,13సెప్టెంబర్,ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామానికి చెందిన మన్యం నరసమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని తుంగతుర్తి మాజి శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ సూచన మేరకు శుక్రవారం మాజి మార్కెట్ కమిటి డైరెక్టర్ గాజుల తిరుమల్‌రావు మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ఒక క్వింటా బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో తూముల వెంకటేశ్వర్‌రావు,బొడ్డు వెంకన్న, పిట్టల జానయ్య, నెల్లుట్ల చంద్రయ్య,మల్లయ్య,బంటు సంతు, గాజుల విజయ్, బొమ్మకంటి రాంబాబు,లింగయ్య,విజయ్,సంకి పాంచి, వనం లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలి

### ఎమ్మెల్యే సామేల్

నూతనకల్,13సెప్టెంబర్,ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఆయా యూత్ సభ్యులు, ఉత్సవ కమిటి సభ్యులు ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండటంతోపాటు ,భక్తిని పెంపొందించుకోడానికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి,తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ, మాజి ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు తొనుకునూరి సైదులు గౌడ్, పచ్చిపాల సుమతి వెంకన్న, బద్దం ప్రశాంత్, కృష్ణ నాయక్, నకిరేకంటి వెన్న,బండారు లింగారెడ్డి,బద్దం వెంకట్‌రెడ్డి ,సురకంటి చంద్రారెడ్డి,ఆయా యూత్ సంఘాల సభ్యులు , ఉత్సవ కమిటి సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్ హేయమైన చర్య

పెన్‌పహాడ్,13సెప్టెంబర్,ప్రభాతవార్త:



బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్ అన్నారు.గురువారం రాత్రి స్థానిక పోలీస్‌లు ముందస్తుగా అరెస్ట్ చేసిన నేపథ్యంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి,అరికపూడి గాంధీల మధ్య పొలిటికల్ వార్‌ను పుట్టిస్తున్న నేపథ్యంలో గురువారం కౌశిక్‌రెడ్డి ఇంటికి వెళ్లి పార్టీ శ్రేణుల మధ్య తోపులాట ఘర్షణ వాతావరణంతో మాజి మంత్రి హరీష్‌రావు అరెస్టును నిరసిస్తూ అర్థరాత్రి వరకు బిఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారని ,బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టుకు నిరసనగా హైద్రాబాద్‌కు వెళ్లేందుకు గులాబిశ్రేణులు సిద్ధం అవుతున్నారనే సమాచారంపై తమపే పెన్‌పహాడ్ ఎస్ఐ పెరిక రవీందర్ ఆదేశాలమేరకు పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మురళీధర్‌రెడ్డి,ప్రవీణ్‌లు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం సరైందికాదని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై ఆరికెపూడి గాంధీ దౌర్జన్యానికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండించారు.అరెస్ట్ అయినవారిలో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగందర్, నారాయణగూడెం (అనంతారం)పిఏసిఎస్ చైర్మన్ నాతాల జానకిరామ్‌రెడ్డి, నాయకులు వై.జగన్,మీసాల లింగయ్య,మామిడి సతీష్,ఒగ్గు గోపిలు ఉన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల ముందస్తు అరెస్ట్

నూతనకల్,13సెప్టెంబర్,ప్రభాతవార్త:

కేశంపేట పోలీస్ స్టేషన్‌నుండి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే , మాజి తన్నీరు హరీష్ రావు పదివేలమంది కార్యకర్తలు హాజరవ్వాలని ఇచ్చిన పిలుపుమేరకు బయలుదేరి వెళుతున్న మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఇండ్లపై రాళ్లతో దాడులు చేస్తూ అక్రమంగా వారిని అరెస్టు చేయడం సరికాదని,ఇది ప్రజాస్వామ్యం కాదని ప్రజా వ్యతిరేక ప్రభుత్వమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పుల వీరు యాదవ్, కరుణాకర్‌రెడ్డి,సైదులు, వీరమల్ల యాదగిరి ,సతీష్,మహేష్,నరేష్, తదితరులు ఉన్నారు.

## సీతారాం ఏచూరి మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

### మట్టిపల్లి సైదులు

మోతె,13సెప్టెంబర్,ప్రభాతవార్త:



సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు.శుక్రవారం పార్టీ మోతె మండల కమిటి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సిపిఓం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ అత్యంత మేధావిని దేశం కోల్పోయిందని అన్నారు.గత 50 ఏళ్లుగా సిపిఎం పార్టీలో అత్యంత చురుకుగా , కీలకంగా సిద్ధాంతాలకు కట్టుబడి పని చేశారని,ఎన్నో పదవులు చేపట్టిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఏచూరి ఆశయసాధనకోసంకట్టుబడి ఉంటామని అన్నారు. దేశాభివృద్ధికి ఆయన చేసిన సేవలు,సూచనలు మరువలేమని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి,మండల కమిటి సభ్యులు కిన్నెర పోతయ్య, దోసపాటి శ్రీను, చర్లపల్లి మల్లయ్య,దోసపాటి చిన్న శ్రీను, చర్లపల్లి యాదమ్మ, సోమయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## కరక్కాయల గూడెంఅన్నదానం



మోతె,13సెప్టెంబర్,ప్రభాతవార్త:

మండల పరిధిలోని కరక్కాయల గూడెం గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం శ్రీ లక్ష్మి నరసింహస్వామి యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ యుగందర్ రెడ్డి,నూకల మధుసూదన్‌రెడ్డి, పగిళ్ల నరేష్, నవీన్ యాదవ్, డి.మహేష్,ఉపేందర్, జి.మహేష్, కమిటి సభ్యులు,తదితరలు పాల్గొన్నారు.

# జాగృతి కళాశాలలో స్వాగతోత్సవ వేడుకలు

<u>భువనగిరి రూరల్,ప్రభాతవార్త:</u>

పట్టణంలోని జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల స్వాగతోత్సవ వేడుకలను స్థానిక ఏ.ఆర్ గార్డెన్స్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు తదితర రంగాలలో కూడా ముందంజలో ఉండాలని, సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ అనే భూతంతో వేధింపులకు గురి చేయకుండా సోదర భావంతో మెలుగుతూ పై చదువుల నిమిత్తం సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యను డిగ్రీతోనే కాకుండా ఉన్నత స్థాయి చదువులను చదివి భవిష్యత్తులో ఉన్నతశిఖరాలను అధిరోహించాలని, ప్రతి సంవత్సరం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నిర్వహించే క్రీడలు, జాతీయస్థాయి ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలలో జాగృతి విద్యార్థులు ఎంపిక అవుతున్నట్లు తెలిపారు. కళాశాల విద్యార్థుల ఆటపాటలు, మిమిక్రీ,




నాటికలు, సాంప్రదాయక వేషధారణ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ సింగనబోయిన మల్లేశం, కళాశాల చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ.మణిపాల్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్.నవీన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు మండల అధ్యక్షులుగా గడసంతల మధుసూధన్

<u>ఆలేరు ప్రభాతవార్త:</u>



ఆలేరు పట్టణ కేంద్రంలో పిఆర్‌టీయు మండల సర్వసభ సమావేశం స్థానిక ప్రకాష్ గార్డెన్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. పిఆర్‌టీయు టీఎస్ నూతన మండల అధ్యక్షునిగా గడసంతల మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా నారెడ్డి దశమంతా రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా మాదాని జోసఫ్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షులుగా ఉషారాణి, మహిళా కార్యదర్శి వి.రాణి తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. పిఆర్‌టీయు టీఎస్ సంఘం బలోపేతం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్ హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దయ్యాల సంపత్, అంగడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకులు అక్రమ అరెస్టు

<u>గుండాల ప్రభాతవార్త:</u>

మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు హైదరాబాద్ వెళ్ళుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులను గుండాల పోలీసులు అరెస్టు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు పీఎసిఎస్ డైరెక్టర్, మాజీ జెడ్పీటీసీ మందడి రామకృష్ణ రెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షులు అట్లా రంజిత్ రెడ్డి, పార్టీ జనరల్ సెక్రటరీ గడ్డమిది మహాదేవ్, గ్రామ శాఖ అధ్యక్షులు గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్, వీరమల్ల సోమన్న, యువజన నాయకులు అన్నెపర్తి బిక్షం, నాగేల్లి రమేష్ తదితరులను అరెస్టు చేశారు



## కేఎల్ఆర్‌టీ పాయింట్‌ను ప్రారంభించిన అంగడి ఆంజనేయులు

<u>ఆలేరు ప్రభాతవార్త:</u>



ఆలేరు పట్టణ కేంద్రంలో కెఎల్ఆర్‌టి పాయింట్ యజమాని కుడికాల భావన ఋషి నూతన కెల్ఆర్‌టీ పాయింట్‌ను కాంగ్రెస్ యువజన నాయకులు అంగడి ఆంజనేయులు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో దొంతుల ఎల్లేష్, బాలసిద్ధులు, నరేష్, పవన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ డైరీ ఎన్నికల్లో కాంగ్రెస్ దే హవా -ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి ఆరు డైరెక్టర్లను గెలిపించుకున్న ప్రభుత్వ విఫ్

<u>భువనగిరి ప్రభాతవార్త:</u>



ఉమ్మడి నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహాకార సంఘం మధర్ డైరీ నర్మూల్ పాలకవర్గం ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బలపరిచిన ఆరుగురు అభ్యర్థులు భారీ మెజార్టీతో డైరెక్టర్లుగా గెలిచారు. ఈ సందర్భంగా హయత్ నగర్ మదర్ డైరీ వద్ద, ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, ఆలేరు నియోజకవర్గల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పాల ఉత్పత్తిదారుల చైర్మన్ల సంబరాలు అంబరాన్ని అంటాయి. బీర్ల ఐలయ్య బలపరిచిన అభ్యర్థుల్లో గుడిపాటి మధుసూదన్ రెడ్డి, కల్లేపల్లి శ్రీశైలం, పుప్పాల నర్సింహులు, బత్తుల నరేందర్ రెడ్డి, రుద్రాల నరసింహారెడ్డి, మండలి జంగయ్య ఆరుగురు డైరెక్టర్లు గెలుపొందారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ-రంగారెడ్డి మదర్ డైరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆరుగు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు పాల ఉత్పత్తిదారుల చైర్మన్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గెలిచిన ఆరుగురు డైరెక్టర్లకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలకు సహకరించిన ఉమ్మడి నల్లగొండ మంత్రులు, ఎమ్మెల్యేలకు, ఎంపిలకు, ఎమ్మెల్సీలకు, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, మండల, పట్టణ, మున్సిపల్ కౌన్సిలర్‌లకు, ప్రజాప్రతినిధులకు తదితరులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

యాద్రాద్రి భువనగిరి వార్త

## ప్రభుత్వ విద్యారంగంలో అందరూ కృషి చేయాలి: ఎమ్మెల్సీ

<u>ఆలేరు ప్రభాతవార్త:</u>



ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దాసరి మంజుల అధ్యక్షతన స్కూల్ అసిస్టెంట్ ఇన్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు గోన యోగేశ్వరరావు ఉద్యోగ విరమణ వీడ్కోలు అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విలువలతో కూడిన విద్య, ప్రమాణాలు, ఉపాధితో కూడిన విద్య మూడు అంశాలతో కూడిన విద్యా రంగ అని, ముఖ్యంగా విలువలతో కూడిన విద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తే విద్యారంగం అభివృద్ధి చెందదని తెలిపారు. విద్యారంగం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ విద్యారంగాన్నే ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. విలువలతో కూడిన విద్య పలువురు గోన యోగేశ్వరరావు దంపతులను ఘనంగా పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యుటీఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, ప్రముఖ సమాజ సేవకులు, సీనియర్ రాజకీయ నాయకులు జనగాం ఉపేందర్ రెడ్డి, టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మిరియాల దామోదర్, ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెతుకు సైదులు, టీపీఆర్‌పీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్యామ్ సుందరి, సూరిపల్లి నారాయణ, స్కూల్ అసిస్టెంట్ పోరెడ్డి రంగయ్య, దూడల వెంకటేష్, ఉపాధ్యాయులు మేఘరాజు, రాధిక, ప్రసన్న, హేమలత, సుధారాణి, రోహిణి, వివిధ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమర వీరుల ఆశయాలను కొనసాగించాలి -బోలగాని సత్యనారాయణ

<u>మోటకొండూర్ ప్రభాతవార్త:</u>




తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎందరో మహానుభావులు అమరులైనారని, అమరులైన అమర వీరుల ఆశయాలను కొనసాగించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. ఆయన శుక్రవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరుల వారోత్సవాలో భాగంగా మోటకొండూర్‌లో రెడ్డి గంటిశేషయ్య, మండల పరిధిలోని గ్రామాలు, కాటేపెల్లి, ముత్తిరెడ్డిగూడెంలో, చాడ, మాటూరు పెద్దబాయి, మాటూరులో స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, సీపీఐ మండల సహాయ కార్యదర్శులు ముసుకు పెంటారెడ్డి, ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు పసుల నరసింహ, బోల శ్రీనివాస్, మంచాల రాధమ్మ, బొలగాని అశోక్, జీవిలికపల్లి పాండు, సూర్యనారాయణ, పిట్టల కరుణాకర్, పరశురాం, నల్ల రాములు, కోళ్ల భిక్షపతి, చంద్రమౌళి, నర్సింహులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

ఈనెల 28న జరిగే మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని న్యాయవాదులు, పోలీసులు, ఎక్సైజ్ అధికారులను సీనియర్, జూనియర్ సివిల్ జడ్జిలు జిట్టా శ్యాంకుమార్, మారుతిప్రసాద్‌లు కోరారు. శుక్రవారం హుజూర్‌నగర్ సివిల్ కోర్టులో న్యాయవాదులు, పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత లోక్ అదాలత్ నిర్వహణలో సూర్యాపేట జిల్లాలో హుజూర్‌నగర్ ప్రథమ స్థానంలో నిలవడంతోపాటు, తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 4వ స్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్ర స్థాయిలో లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో ఉన్నత స్థానం లభించే విధంగా కృషి చేసినందుకు న్యాయవాదులకు, పోలీస్‌వారికి ప్రత్యేకాభినందనలు తెలిపారు. అదే స్ఫూర్తితో అందరు ఈనెల 28న జరగబోతున్న లోక్ అదాలత్‌ను నిర్వహించేలా కృషి చేసి మెరుగైన ప్రతిభ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, జక్కుల నాగేశ్వరరావు, నగేష్ రాథోడ్, కుక్కడపు సైదులు, ఉదారి యాదగిరి, కొట్టు సురేష్,



పిడమర్తి చంద్రయ్య, మహిళ న్యాయమూర్తులతోపాటు హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు, కోదాడ రూరల్ సిఐ రజితారెడ్డి, హుజూర్‌నగర్ ఎస్ఐ ముత్తయ్య, మఠంపల్లి ఎస్ఐ వీరాంజనేయులు, మేళ్లచెరువు ఎస్ఐ పరమేష్, చింతలపాలెం ఎస్ఐ సైదిరెడ్డి, గరిడేపల్లి ఎస్ఐ నరేష్, నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్, పాలకీడు ఎస్ఐ లక్ష్మీనర్సయ్య, ఎక్సైజ్ ఎస్ఐ జగన్ మోహన్‌రెడ్డి, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

## ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ గండ్లు పూడ్చాలి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

అకాల వర్షాల వల్ల ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌కు ఏర్పడ్డ గండ్లను పూడ్చాలని మాజీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. శు క్రవారం ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ 14వ కిలో మీటర్ వద్ద ఏర్పడ్డ పెద్ద గండి ప్రాంతాన్ని ఆయన స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ ఎడమ కాలువకు నడిగూడెం మండలం రామచంద్రాపురం వద్ద, హుజూర్‌నగర్ ప్రాంతంలో 14వ కిలో మీటర్ వద్ద రెండు చోట్ల గండ్లు పడి సాగర్ జలాలు వృధా అవుతున్నాయని గం డ్లను పూడ్చి రైతులను ఆదుకోవాలన్నారు. అలాగే నియోజకవర్గంలో వర్షాల వల్ల చెరువులకు, కుంటలకు ఏర్పడిన గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చి చెరువులను, కుంటలను సాగర్ నీటితో నింపి పొలాలను కాపాడాలన్నారు. వర్షాల వల్ల దెబ్బతిన్న పంట పొలాలకు ఎకరానికి రూ.30 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సయ్యద్ అబ్దుల్ నబీ, సారెడ్డి భాస్కర్‌రెడ్డి, గుజ్జుల సుజాత అంజిరెడ్డి, కీత జయమ్మ ధనమూర్తి, షేక్ అలీ, గువ్వల వీరన్న, కామిశెట్టి వెంకటేశ్వర్లు, మల్లేపల్లి వీరబాబు, సుందరయ్య, మాడ్గుల పరుశురాం, కీతా కృష్ణమోహన్, నర్సింహారావు, సుధాకర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్ చేయడం సరికాదు

చింతలపాలెం సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులను స్థానిక పోలీసులు గురువారం రాత్రి ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడికి నిరసనగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు హైద్రాబాద్‌లో నిర్వహిస్తున్న ధర్నా పిలుపు మేరకు హైద్రాబాద్ బయలుదేరుతున్న బిఆర్ఎస్ ఉద్యమ నాయకులను తెల్లవారుజామున ముందస్తుగా అరెస్ట్ చేయడం సరికాదని తెలిపారు. అరెస్ట్ చేసిన వారిలో పార్టీ నాయకులు సత్యనారాయణరెడ్డి, మోర్తాల వెంకటరెడ్డి, శేషు, మైబెల్లి, వెంకటరంగారెడ్డి, లక్ష్య తదితరులున్నారు.

## అర్హులై ఉండి ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలి

చింతలపాలెం సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

చింతలపాలెం మహిళ సమాఖ్యానందు మహిళ రైతు ఉత్పత్తిదారులు సంస్థని కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఎఫ్‌పిసి కంపెనీ నందు సీఈవోగా పని చేయుటకు అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని మండల చైర్మన్ నాగలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుకు 18 సంవత్సరాల వయసు ఉండాలని, బిడిలో మెంబర్స్‌గా ఉన్న వారికి లేని ఎడల వారి పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, స్వయం సహాయక సంఘంలోని పిల్లలకు రెండవ ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అగ్రికల్చర్ బిఎస్సీ, లేదా బిబిఏసి డిప్లమో అగ్రికల్చర్ పూర్తి చేసి ఉండవలెను. వ్యవసాయరంగంలో సంబంధం ఉండి బిజినెస్‌లో, మార్కెటింగ్‌లో ఒక సంవత్సరం అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. మహిళలకు ప్రాధాన్యం ఉంటుంది. లేని ఎడల పురుషులకు అవకాశం ఉంటుందన్నారు. ఇది తాత్కాలికం అన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈనెల 17వ తేదీలోగా మండల సమాఖ్యానందు దరఖాస్తులు స్వీకరించబడునట్లు ఆమె తెలిపారు. వివరాలకు 6281124080కు సంప్రదించగలరు.

## ఓటరు జాబితా సరిచూసుకోవాలి

చింతలపాలెం సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామపంచాయితీ కార్యాలయాలలో, అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయం చింతలపాలెం నందు వార్డుల వారీగా ఓటరు జాబితాను ప్రచురించినట్లు శు క్రవారం ఎంపిడివో ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అన్ని గ్రామాల ప్రజలు తమ ఓట్లు ఉన్నాయో, లేవో సదరు ఓటరు జాబితాలో పరిశీలించుకోగలరని తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో లిఖిత పూర్వకంగా సంబందిత గ్రామ పంచాయితీ కార్యదర్శికి ఈనెల 21వ తేది సాయంత్రం 5గం.లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండనవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## ఘనంగా గోమాతకు పూజా కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో శుక్రవారం గోమాతకు గోపూ జ కార్యక్రమ ం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మంగళగిరి చలమాచార్యులు దంపతులు, ప్రజాపతి మనోహర్ దంపతులకు కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి.లక్ష్మణ్‌రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, కండె వెంకటేశ్వర్లు, జ్యో తి, ఎరగాని గోపాలం, సైదులు, పుష్పావతి, ఆలయ సిబ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



ప్రజలు ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని మల్లన్ననగర్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపం వద్ద తండు హరికృష్ణగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సిఐ చరమందరాజు ప్రారంభించి మాట్లాడుతూ విగ్రహాలను నిమజ్జనం చేసేటపుడు జాగ్రత్తలు పాటించి నిమజ్జన కార్య క్రమం పూర్తి చేసుకోవాలని పోలీస్ వారికి ట్రాఫిక్ విషయంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కౌన్సిలర్ జక్కుల శంభయ్య, కొమ్ము శ్రీను, తండు సాయిరాం, కేశగాని నాగేశ్వరరావు, కోడి ఉపేందర్, తమ్మిశెట్టి రాములు, గొల్లగోపు గురుమూర్తి, చక్రాల శ్రీనివాస్, వేముల అఖిల్, తమ్మిశెట్టి రాజా, శ్రీరాం, హనుమంతు, మణికంఠ, సిద్ధు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## జక్కుల వెంకటేశ్వర్లు మరణం బాధాకరం

### - కాంగ్రెస్ పార్టీ నాయకుల సంతాపం

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ, యాదవ సంఘం నాయకుడు జక్కుల వెంకటేశ్వర్లు (రాయుడు) అకాల మరణం బాధాకరమని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్ర వారం హఠాన్మరణం చెందిన పార్టీ నాయకుడు జక్కుల వెంకటేశ్వర్లు భౌతిక కాయంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులకుప్రగాఢ సానుభూతిని తెలిపి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరితో కలివిడిగా ఉండి పార్టీ కార్యక్రమాల్లో, యాదవ సంఘ కార్యక్రమాల్లో చురుగ్గా ఉండే వెంకటేశ్వర్లు చనిపోవడం జీర్ణించుకోలేక పోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ గొట్టె వెంకటరామయ్య, జక్కుల మల్లయ్య, పాశం రామరాజు, కౌన్సిలర్ జక్కుల శంభయ్య, కోడి ఉపేందర్, బెల్లంకొండ శ్రీనివాస్, వేల్పుల మోహన్‌రావు, పలువురు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మరణం ప్రజాతంత్ర లౌకిక శక్తులకు తీరనిలోటు

*తిరుమలగిరి 13 ప్రభాతవార్త*

సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమం ముఖ్యంగా ప్రజాతంత్ర లౌకిక శక్తులకు తీవ్రమైన లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పేర్కొన్నారు. శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలో సీతారాం ఏచూరి సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి జోహర్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాం ఏచూరి మృతి దేశానికి తీరని నష్టమని ఒక మేధావిని ఈ దేశం కోల్పోయిందని ఆ నష్టం పూడ్చలేనిదని చెప్పారు. భారతదేశ రాజకీయాలలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వ నియామకంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వ ఏర్పాటులో కీలకమైన పాత్ర పోషించారని కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధిహామీ పథకం రూపొందించడంలో సమాచార హక్కు చట్టాన్ని తీసుకరావడంలో సీతారాం ఏచూరి ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా అవార్డు గ్రహీత పొందిన వ్యక్తి సీతారాం ఏచూరి అని తను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి దాకా



పోరాడారని వారి ఆశయ సాధనే వారికి నిజమైన జోహర్లు అర్పించినవారవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడెం లింగయ్య, కడారి లింగయ్య, బందెల అబ్రహం, చారి, వనం సోమయ్య, మూల సత్తయ్య, విపిరాల సోమయ్య, రాములు, చిత్తలూరు సోమయ్య పాల్గొన్నారు.

# త్వరలో ఉమ్మడి జిల్లాలో ఆయల్ ఫామ్ కంపెనీ ఏర్పాటు

## డిజిఎం యాదగిరి

*తిరుమలగిరి 13 ప్రభాతవార్త*

జిల్లాలోని ఆయిల్ ఫామ్ తోటల సాగుతో అనువైన భూములు ఉన్నాయని నీటి వసతి ఉన్న రైతులు సాగు చేసి నికర ఆదాయం పొందాలని పతంజలి ఆయిల్ ఫామ్ తెలంగాణ డిప్యూటీ జనరల్ మేనేజర్ బి.యాదగిరి అన్నారు. తిరుమలగిరి మండలం మాలిపురం గ్రామంలో ఆయిల్ ఫామ్ తోటల సాగు చేస్తున్న ఏడుదొడ్ల మధుసుదన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోని ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని కోరారు. ఈ పంటకు కూలీ ఖర్చులు తక్కువ, కోతుల బెడద లేదన్నారు. ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రభుత్వం నియమించిన కంపెనీ వారే విక్రయిస్తారని మధ్య దళారుల బెడద ఉండదని అన్నారు. జిల్లాలోని భూములు ఆయిల్ ఫామ్ తోటల సాగుకు చాలా అనువైన భూములని చెప్పారు. త్వరలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో



పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీని ఏర్పాటు చేస్తున్నారని రైతులు ఏలాంటి అపోహలకు పోకుండా ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, నాగరాజు, రైతులు వెంకట్‌రెడ్డి, మధుసుదన్‌రెడ్డితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ముసాయిదా ఓటరు జాబితా ప్రదర్శన

*త్రిపురారం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*

రాష్ట్ర ఎన్నికల కమిషన్ అదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా శుక్రవారం మండలంలోని 32 గ్రామపంచాయతీలలో వార్డుల వారి ఓటర్‌ఫోటోతో కూడిన ముసాయిదా ఓటర్ల జాబితాను అయా గ్రామపంచాయతీలలో ప్రదర్శించినట్లు ఇంచార్జి ఎంపిడిఓ కున్‌రెడ్డి విజయకుమారి తెలిపారు. ఈ సందర్భంగాఅమె మాట్లాడుతూ మంలడంలోని 32 గ్రామపంచాయతీలలో 270 వార్డులకు సంబంధించి 2024 శాసనసభ ఎన్నికల ఓటరు జాబితా ప్రామాణికతో ఒకే కుటుంబం ఒకే వార్డులో ఉండేలా రూపొందించిన జాబితాను కమిషన్ నిర్ధేశిత షెడ్యూల్ ప్రకారం విడుదల చేసినట్లు తెలిపారు. జాబితాపై అభ్యంతరాలుఉంటే ఈనెల 14న నుండి 21 వరకు అధారాలతో సంబంధిత పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని ఓటర్ జాబితా పారదర్శక రూపకల్పనకు ఈనెల 18నగుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో మండలస్థాయిలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వచ్చిన అభ్యంతరాలపై జిల్లా పంచాయతీ అధికారి విచారణ చేసి ఈనెల 26న క్లీయర్ చేసి, ఈనెల 28న తుది జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు.అమె వెంట ఎంపిఓ సుధీర్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు గజ్జల అనిత, మహమ్మద్ అజ్మత్, అదాస్ శ్రీనివాస్‌లున్నారు.

# ప్రతి ఒక్కరూ వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

## -6వ వార్డు కౌన్సిలర్ సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్దలతో వినాయక చవితి ఉత్స వాలను జరుపుకోవాలని మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీ కౌన్సి లర్ సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం శివాజీ యువసేన అధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయ చవితి ఉత్స వాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కౌన్సి లర్ సుమారు 1200మందికి మహా అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలోశివాజీ యువసే సభ్యులు కావలి వెంకన్న, పులిమలుపుల శ్రీనివాస్, బత్తిని సైదులు, సత్యనారాయణ, భూతరాజు హరీష్, నిఖిల్, రాజేష్, ఉదయ్, కళ్యాణ్, అశోక్,అఖల్ తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ పూర్వ విద్యార్థికి జాతీయస్థాయి ర్యాంక్

*త్రిపురారం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని లిటిల్‌ఫ్లవర్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సలికంటి సంతోష్‌కు ఇండియన్ కౌన్సిల్ అఫ్ అగ్రికల్చర్ పరిశోధనలో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌విభాగంలో ఎటమాలజీ, నెమటాలజీ విభాగంలో జాతీయస్థాయిలో 33 ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా 2015-16లో 10వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థికి జాతీయస్థాయి ర్యాంక్ రావడం పట్ల పాఠశాల ప్రిన్సి పల్ కందిమళ్ల దామోదర్ అయనను శాలువా కప్పి శుక్రవారం అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్



తుమ్మలపల్లి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకట్, పరమేష్, మహేష్, సైదయ్య, క్రాంతి, అనంతలక్ష్మి, మానస తదితరులుఅభినందించారు.




# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాకారుల ప్రదర్శన

*తిరుమలగిరి 13 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని మామిడాల గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో వేముల శ్రవణ్ బృందం శుక్రవారం పలు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలను చైతన్యపరుస్తూ అవగాహన కళా ప్రదర్శన నిర్వహించారు. యువత మత్తు పదార్థాలకు బానిసై సమాజంలో నేరస్తులుగా మారుతున్నారని గంజాయి నియంత్రణ, మాదక ద్రవ్యాల నిషేధం, ఆరోగ్య పరిస్థితులపై పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ, స్వచ్ఛదనం, పచ్చదనం వంటి కార్యక్రమాలపై పాటలు, కళా ప్రదర్శనతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సారధి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంట బిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెల రాములు, టీం సభ్యులు కుందమల్ల నాగలక్ష్మి, పల్లెల లక్ష్మణ్, వంటేపాక ప్రియాంక, మేడి ఇంద్రజ, మేడి ప్రియదర్శిని, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మెన్

*తిరుమలగిరి 13 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సి పాలిటీ పరిధిలోని పెద్ద చెరువును గణేష్ నవరాత్రి సందర్భంగా ఈ నెల 16వ తేదిన గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను మున్సి పల్ చైర్‌పర్స న్ శాగంటి అనసూయ రాములు శుక్రవారం నాడు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ ఇన్‌చార్జి కమిషనర్ బుచ్చిబాబు, తిరుమలగిరి తహసీల్దార్ జానీ మహ్మద్, మున్సి పల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చోరీకి పాల్పడితే కఠిన చర్యలు

*నాగారం 13 ప్రభాతవార్త*

అక్రమ కలెక్షన్ల ద్వారా విద్యుత్ చోరీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విద్యుత్ ఏఈ మహేంద్రనాథ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట డివిజన్ విజిలెన్స్ టీం ఆధ్వర్యంలో ఏడిఈలు ఏఈలు సబ్ ఇంజనీర్ల 25 మందితో 13 బృందాలుగా ఏర్పడి నాగారం మండల కేంద్రంలో 650 కనెక్షన్‌లను తనిఖీ చేయగా 54 కేసులు నమోదైనట్లు ఆయన తెలిపారు. వ్యాపార నిమిత్తం విద్యుత్ వినియోగించుకునే వాళ్ల సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సిబ్బందికి సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్‌మెన్లు, అసిస్టెంట్ లైన్‌మెన్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గణపతి అన్నప్రసాద వితరణ విశేష స్పందన

నేరేడుచర్ల సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త





నేరేడుచర్ల పట్టణంలో పలు మండపాలలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా 7వరోజు శుక్రవారం అన్న ప్రసాద వితరణకు విశేష స్పందన లభించింది. గణపతి విగ్రహాల వద్ద అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీకోదండ రామాలయంలో, రాఘవేంద్ర కాలనీ, మున్సిపాల్టీ కార్యాలయం వీధిలోని విఘ్నేశ్వర మండపాల వద్ద నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద స్వీకరణకు భక్తులు బారులు తీరారు. మొత్తంగా సుమారు 5 నుండి 6వేల మంది అన్నదానంను స్వీకరించారు. కోదండరామాలయంలో తహసిల్దార్ సురిగి సైదులు, మున్సిపాల్టీ కార్యాలయం సమీపంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డి, రాఘవేంద్ర కాలనీలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరితలు అన్న ప్రసాద వంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాలలో పాలకీడు ఎంపిపి భూక్య గోపాల్, ఎంపిడివో సోమసుందర్‌రెడ్డి, ఎస్ఐ రవీందర్, వైద్యాధికారిణి పున్న నాగిని, మార్కెట్ కమిటి కార్యదర్శి సనీ, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, కట్ట గణేష్‌రెడ్డి, కొణతం ఆదిరెడ్డి, రాచకొండ రామచంద్రరావు, రాచకొండ రామ్మోహన్‌రావు, పులిజాల వెంకటరమణారావు, రావులపల్లి ప్రసాద్, గోళ్ల సుధాకర్, ఉప్పల కృపాకర్, రాచకొండ నాగమాధవ్, నిమ్మగడ్డ సుబ్బారావు, రాచకొండ శ్రీనివాసరావు, రాగిరెడ్డి గోపాల్‌రెడ్డి, కుంకు మోహన్, ఎడవెల్లి వెంకటరెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, కొణతం చినలచ్చిరెడ్డి, చింతమళ్ల సైదులు, పాండునాయక్, మాశెట్టి సైదయ్య, జెట్టి వెంకన్న, సతీష్‌రెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు

## కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘన నివాళి

నేరేడుచర్ల సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త



భారత కమ్యూనిస్ట్ పార్టీ అఖిల భారత జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి అనారోగ్యంతో మృతి చెందటంతో శుక్రవారం స్థానిక అరిబండి భవన్‌లో ఆయన చిత్రపటానికి పలు పార్టీలకు చెందిన నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను,సిపిఎం, సిపిఐ, టిడిపి నాయకులు కొడమగుండ్ల నగేష్, ధూళిపాల ధనుంజయనాయుడు, ఇంజమూరి వెంకటయ్య, కుంకు తిరపతయ్య, నీలా రామ్మూర్తి, కట్టా మధు, మామిడి నాగ సైదులు, ఆనగంటి మీనయ్య, ఎడ్ల సైదులు, సట్టు శ్రీను, చిలకరాజు శ్రీను, భరత్, వెంకన్న, ఏసు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షేక్ బందగీ వర్ధంతి

నేరేడుచర్ల సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త



భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన షేక్ బందగీ వర్ధంతిని శుక్రవారం సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ, మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాస పల్లయ్య, అంబటి భిక్షం, సంధ్య, సత్యమ్మ, భిక్షం, లక్ష్మి, పావని, మరియమ్మ, మల్లేశ్వరి, లక్ష్మమ్మ, నాగేంద్ర, నాగమణి, మాలాంబి, ఫాతిమా, సైదాబి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగణపతిస్వామివారి సన్నిధిన సామూహిక కుంకుమార్చనలు

మేళ్లచెరువు సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త



స్థానిక శ్రీవాసవి భవన్‌లో శుక్రవారం శ్రీగణపతిస్వామివారి నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం 7వ రోజు శ్రీగణపతి స్వామివారికి, శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, పారాయణములు, అభిషేకములు, దైవనామస్మరణ భజనలు, హారతులు, అన్నప్రసాద వితరణ, విశేష అర్చనలు, పూజలు కన్నుల పండువగా జరిగాయి. మై హోం ఇండస్ట్రీయస్ శ్రీనగర్ కాలనీలో, సువర్ణ కాలనీలో, రెయిన్ ఇండస్ట్రీయస్ ప్రియా నగర్ కాలనీలో, మండలంలోని 14 గ్రామాల్లో 7వ రోజు ఉత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, యాజి తవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, స్వర్ణ యాజి వెంకటనారాయణ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కూలిన బ్రిడ్జి వద్ద తాత్కాలిక మార్గం ఏర్పాటుకు పనులు ప్రారంభం

మేళ్లచెరువు సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త

మండలంలోని కందిబండ సమీపాన మేళ్లచెరువు –కోదాడ ప్రధాన రహదారిపై ఇటీవల వరదల్లో కూలిపోయిన బ్రిడ్జి వద్ద తాత్కాలికంగా మార్గం ఏర్పాటు చేసేందుకు శుక్రవారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఏఈ సతీష్, గ్రామ పంచాయితీ కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ సుమారు వారం రోజుల్లో బస్సులు, లారీలు నడుస్తాయని అన్నారు. ఈ పనుల్లో పెద్ద సంఖ్యలో పనివారు పాల్గొని ముమ్మరంగా పనులు నిర్వహిస్తున్నారు.



## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పెద్దవూర, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త:



పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చలకుర్తి గ్రామానికి చెందిన మాసిన కరుణాకర్‌రెడ్డికి ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ.45వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదలను ఆదుకోవడానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామసర్పంచ్ లలిత వెంకటే రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత



పెద్దవూర, సెప్టెంబరు 13 (ప్రభాతవార్త:

దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. శుక్రవారం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బట్టుగూడెం గ్రామంలో 90మంది మహిళలకు రూ.45వేలు విలువ చేసే చీరలు, యువకులకు పైజామాలు అందజేశారు. ఈ సందర్భంగా దైవభక్తి ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూన్‌రెడ్డి వెంకట్ రెడ్డి, కూన్‌రెడ్డి రామాంజిరెడ్డి, రేణుక, సత్యనారాయణ రెడ్డి, గుంటక కృష్ణారెడ్డి, నక్కల శంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బొంగరాల జానయ్య, మహేందర్, వెంకటేశ్వర్లు,మల్లేష్, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపాలి

### - ఎంపిడివో సోమసుందర్‌రెడ్డి

నేరేడుచర్ల సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త

గ్రామ పంచాయితీ ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఎంపిడివో సోమసుందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల వ్యాప్తంగా ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని 19 గ్రామ పంచాయితీలు, 168 వార్డులకు సంబంధించిన ఓటర్ల జాబితాను సంబంధిత గ్రామ పంచాయితీ కార్యాలయంలో అందుబాటులో ఉంటుందన్నారు. ఆ ఓటర్ జాబితా పూర్తిగా పరిశీలించి వాటిలో ఏమైనా తప్పులు, అభ్యంతరాలు ఉంటే ఈనెల 21 వరకు లిఖిత పూర్వకంగా ఆయా గ్రామ కార్యదర్శులకు అందించాలని కోరారు. ఏమైనా అభ్యంతరాలు వస్తే వాటిని పరిశీలించి ఈనెల 26న ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. అనంతరం ఓటర్ల తుది జాబితాను 28న విడుదల చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, ఎంపిడివో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవర్లు అనుమతులన్నీ కలిగి ఉండాలి

## - రోడ్డు ప్రమాదాలను తీవ్రంగా పరగణిస్తాం
## - ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సులో డి.ఎస్.పి రవి






ప్రభాతవార్త, సూర్యాపేట:

సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్థానిక పబ్లిక్ క్లబ్‌లో శుక్రవారం ఆటో ఆటో డ్రైవర్లకు పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ఐ సాయిరాం, పట్టణ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సూర్యాపేట డిఎస్‌పి రవి పాల్గొని ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ, నిబంధనలు, మోటార్ ట్రాన్స్పోర్ట్ చట్టాలపైరు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ఆటో అనేది ప్రతి సామాన్యుడి రథం, ఆటో డ్రైవర్లు వారి వృత్తిని గౌరవించాలి, ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి, ప్రతి ఒక్కరినీ సురక్షితంగా గమ్యానికి చేర్చాలి అని అన్నారు. ఆటోలకు చట్టపరమైన అన్ని అనుమతులు కలిగి ఉండాలి, డ్రైవర్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి అన్నారు. నిబంధనల మేరకు డ్రైవర్ యూనిఫామ్ ధరించాలి అన్నారు. రోడ్లపై ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు, ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపొద్దు, బాధ్యతగా నడుచుకోవాలి అన్నారు. ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తే ఆటో సీజ్ చేయడం జరుగుతుంది. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు. సరదాకు ఆటోలు నడిపే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటాము. పాఠశాల, కళాశాల విద్యార్థినిలను తీసుకెళ్లే వారు విద్యార్థినిలను సురక్షితంగా గమ్యానికి చేర్చాలి. కొత్త చట్టాలలో రోడ్డు ప్రమాదాలను తీవ్రమైన నేరంగా పరిగణిస్తున్నారు, ప్రమాదం జరిగితే క్షతగాత్రులను అక్కడే వదిలేయకుండా తక్షణం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలి, క్షతగాత్రులను ప్రమాదం స్థలంలో వదిలేసి పారిపోతే కఠిన చర్యలు ఉంటాయి అని అన్నారు.కాలం చెల్లిన ఆటోలను రోడ్లపైకి తీసుకురావొద్దు, వాతావరణ కాలుష్యం దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలి. అనుమానిత వ్యక్తులు ఆటోలో ప్రయాణిస్తే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలి, సమాజంలో నష్టం కలిగించే గంజాయి, గుట్కా, ఇతర నిషేధిత వస్తువులు, నకిలీ సరుకులు రవాణా చేయవొద్దు అని తెలిపినారు. ప్రయాణిస్తున్న వారు విలువైన వస్తువులు, బ్యాగ్‌లు, ఇతర వస్తువులు మర్చిపోతే వారికి, లేదా పోలీసు వారికి అప్పగించాలి అని కోరినారు. సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ సురేందర్ మాట్లాడుతూ బస్టాండ్ ప్రాంగణంలో పరిస్థితులకు అనుగుణంగా ఆటోలు నడపాలి, బస్సులు వచ్చి పోయే మార్గంలో అడ్డంకులు కలిగించవద్దు అని కోరారు. ఆటో నడిపే పద్ధతిలో, డ్రైవర్ నడవడికలో మార్పు అనేది రావాలి, సూర్యాపేట ఆటో డ్రైవర్లు మంచి పేరు తెచ్చుకుని ఆదర్శంగా ఉండాలి అన్నారు ఆర్టీసీ డిఎమ్ అన్నారు. పోలీస్ కళాబృందం వారు పాటలతో ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్ సురేందర్ పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ట్రాఫిక్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు జిల్లాలో అపార నష్టం

## - రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపిన కలెక్టర్

ప్రభాతవార్త, సూర్యాపేట:



జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వచ్చిన వరదలతో జరిగిన నష్టం పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శాఖల వారీగా ఎస్‌డిఆర్ఎఫ్/ఎన్‌డిఆర్ఎఫ్ నిబంధనల ప్రకారం రూపొందించిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని కోదాడ మున్సిపాలిటీలో వరదలతో యర్రమళ్ళ వెంటేశ్వర్లు, నాగం మురళి కృష్ణ మరణించినారని వారి కుటుంబ సభ్యులకి ప్రభుత్వం తరుపున ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అందజేయటం జరిగిందని అన్నారు. పశు సంవర్ధన శాఖ ద్వారా 4 ఎద్దులు, 20 గేదెలు, 3 ఆవులు, 22 గొర్రెలు/మేకలు, 105 కోళ్లు మరణించాయని వాటికి నష్ట పరిహారం కింద 13.085 లక్షల రూపాయలు అంచనా వేయటం జరిగిందని తెలిపారు. హౌజింగ్ శాఖ ద్వారా వరదల వల్ల పూర్తిగా 7 కచ్చా ఇల్లులు కూలినాయన్ని, 2 పక్కా ఇల్లులు, 2 కచ్చా ఇల్లులు తీవ్రంగా దెబ్బతిన్నాయన్ని, 28 ఇండ్లు పై కప్పులు గోడలు కూలినాయని, 4910 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయన్ని ఇంటికి రూ. 16500 చొప్పున 8.16 కోట్ల రూపాయలు నష్ట పరిహారం అంచనా వేయటం జరిగిందని కలెక్టర్ అన్నారు. మత్స్య శాఖ ద్వారా 3 చెరువులలో 71 టన్నుల చేపలు అలాగే 31 పడవలు వరదలో కొట్టుకొనిపోయాయని వాటికి 1.13 కోట్ల రూపాయల నష్ట పరిహారం అంచనా వేయటం జరిగిందని అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా జిల్లాలో 33 శాతం కన్నా ఎక్కువ పంట నష్టం 9068.72 హెక్టార్లలో 14.43 కోట్ల రూపాయల పంట నష్టం అంచనా వేయటం జరిగిందని అన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా 126 రోడ్ల తాత్కాలిక మారమ్మతులకు 7.21 కోట్లు 61 కల్వర్ట్‌లు/బ్రిడ్జిలు దెబ్బతిన్నాయని వాటికి మరమ్మత్తు చేయుటకు 36.6 లక్షల రూపాయల నష్టం అంచనా వేయటం జరిగిందన్నారు. రోడ్లు మరియు భవనాల శాఖ ద్వారా రాష్ట్ర రోడ్లు 231.90 కిమి రోడ్లు దెబ్బతిన్నాయని మారమ్మతులకి 1.39 కోట్ల రూపాయలతో అంచనా వేయటం జరిగిందని, గ్రామీణ రోడ్లు 7.10 కిమి దెబ్బతిన్నాయని వాటిని మరమ్మతులు చేయుటకు 4.26 లక్షల రూపాయలతో అంచనా వేయటం జరిగిందని 14 కల్వర్ట్‌లు బ్రిడ్జిలు దెబ్బతిన్నాయని వాటిని మరమ్మత్తులు చేయుటకు 8.4 లక్షల రూపాయలతో అంచనాలు వేయటం జరిగిందన్నారు. మున్సిపాలిటీలలో 19.58 కిమీల రోడ్లు, 12 కల్వర్ట్‌లు బ్రిడ్జిలు దెబ్బతిన్నాయని వాటిని మరమ్మత్తు చేయుటకు 6.32 కోట్ల రూపాయలతో అంచనా వేశారని అన్నారు. విద్యుత్ శాఖ ద్వారా 4461 కరెంట్ స్థంబాలకు గాను 2.23 కోట్లు, 140 కిమీ కండక్టర్ తీగకు 70 లక్షలు, 414 ట్రాన్స్ఫార్మర్స్ మరమ్మత్తులు చేయుటకు 1.80 కోట్ల రూపాయలతో అంచనావేయటం జరిగిందన్నారు. విద్యాశాఖ ద్వారా వరదలతో 4 ప్రాథమిక పాఠశాలలు, 1 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 2 కెజిబివి పాఠశాలలు, 1యంఆర్‌సి భవనం, 1 సోషల్ వెల్ఫేర్ హాస్టల్, 4 ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ దెబ్బ తిన్నాయని వాటికి మరమ్మతులు చేయుటకు 95.40 లక్షల రూపాయలతో అంచనా వేయటం జరిగిందన్నారు. నీటిపారుదల శాఖ ద్వారా జిల్లాలో 40 మైనర్ ఇరిగేషన్ స్కీమ్‌లు, 13 మేజర్ ఇరిగేషన్ స్కీమ్‌లు దెబ్బతిన్నాయని వాటికి మరమ్మత్తులు చేపట్టుటకు 24.30 కోట్ల రూపాయలతో అంచనా వేశారన్నారు. మిషన్ భగీరథ/త్రాగు నీరు సరఫరా పథకం కింద 16 ప్రదేశాలలో 2420 మీటర్ల పైప్ లైన్లు మరమ్మత్తు చేయుటకు 1.00 కోట్ల రూపాయలు, 2 ప్రదేశాలలో 5 మోటార్లు మరమ్మత్తు చేయుటకు 14.5 లక్షల రూపాయలు అలాగే మున్సిపాలిటిలలో 1765 పైప్ లైన్లు దెబ్బతిన్నాయని వాటిని మరమ్మత్తు చేయుటకు 26.27 లక్షల రూపాయలు అంచనా వేయటం జరిగిందని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

మోత్కూర్ ప్రభాతవార్త:



బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడిని నిరసిస్తూ మాజీ మంత్రి టీ.హరీష్‌రావు ఇచ్చిన పిలుపుమేరకు హైదరాబాద్‌కు తరలి వెళుతున్న బీఆర్ఎస్ నాయకులను మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం మోత్కూర్ ఎస్ఐ నాగరాజు అరెస్ట్ చేసి తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పుణ్యబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు జంగ శ్రీను, కొండ సోమలు, గజ్జి మల్లేశం, నాయకులు మరి అనిల్ కుమార్, దాసరి తిరుమలేశు, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, కూరేళ్ల పరమేష్, పురుగుల మల్లయ్య, ముక్కా అశోక్, జంగా శివ, ఆనందసాగరు దేవరపల్లి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరా వ్యవస్థ కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం అమృత 2.0 నిధులతో రూ.12కోట్లతో మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరుచు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు విచ్చేసి, శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏచూరి మరణం పార్టీకి తీరని లోటు

## -వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షులు ప్రకాష్

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

సీపీఎం అఖిల భారత కార్యదర్శి సీతారామ్ ఏచూరి మరణం కమ్యూనిస్టులకు తీరనిలోటు అని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు సురుపంగా ప్రకాష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నమాత్పల్లి సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారామ్ ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురుపంగ ప్రకాష్ మాట్లాడుతూ.. వారి మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని, పార్టీకి తీరని లోటు అని, వారు ఉత్తమ పార్లమెంటేరియన్‌గా పేద ప్రజల హక్కుల కోసం అనేక ఉద్యమాలను రూపొందించిన మహా మేధావి అని కొనియాడారు. ప్రపంచ కమ్యూనిస్టులంతా ఆయన ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యం ప్రకాష్, ఐతరాజు బాలయ్య, కిష్టయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ఏచూరి మరణం పార్టీకి తీరని లోటు

అడ్డగూడూరు ప్రభాతవార్త:

సీపీఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని ఆ పార్టీ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఏచూరి మృతికి సంతాప సూచికగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లంబట్ల శ్రీనివాసరావు, గుడెపు ఎల్లయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు..

## గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన కోరంతా మల్లేష్‌కి గౌటే లక్ష్మణ్ శుక్రవారం 50 కిలోల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మాజీ ఎంపీటీసీ కృష్ణ, కుతూరు లింగం, చితల కృష్ణయ్య, చింతల దాస్, వరిమడ్ల కనకయ్య, గుర్రం శ్రావణ్, గౌటే ప్రశాంత, గౌటే కృష్ణ, శ్రీరాముల ప్రశాంతన; గౌటే భాస్కర్, వెంకటేష్, అరుణ్, హరీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌటే లక్ష్మణ్‌కు కృతజ్ఞతలు చెప్పారు.

## బుల్లెట్ మాధురి చంద్రకు జన్మదిన శుభాకాంక్షలు

### చెప్పిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన బీజేపీ మహిళా మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర అలియాస్ బుల్లెట్ మాధురి జన్మదిన సందర్భంగా శుక్రవారం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతి శుభాకాంక్షలు చెబుతూ అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. పార్టీలో మరింత ఎదగాలని, ప్రజలకు సేవ చేయాలని ఈ సందర్భంగా శృతి ఆకాంక్షించారు. బంగారు శృతితో పాటు ఇతర మహిళా నాయకులకు మాధురి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## సీతారాం ఏచూరి మృతి పట్ల సంతాపం

రాజాపేట ప్రభాతవార్త:



సీపీఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మృతి పట్ల సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సంతాపం తెలిపారు. మహాత్మా గాంధీ చౌరస్తాలో సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అభ్యుదయ కమ్యూనిస్టుగా ఏచూరి దేశవ్యాప్త ప్రజల మెప్పు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దయ్యాల సిద్ధులు, కోయ బాబు, కనకయ్య, కర కిష్టయ్య, చంద్రయ్య, మల్లయ్య, రవి కాల నర్సింలు, సత్తయ్య నర్సి రెడ్డి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్

రాజాపేట ప్రభాతవార్త:



ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపైన అరికేపూడి గాంధీ చేసిన సంచలన వాక్యాలను నిరాకరిస్తూ శుక్రవారం రాజాపేట మహాత్మా గాంధీ చౌరస్తా వద్ద ధర్నా చేయగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. మాలోత్ దేవలా నాయక్, మూడవత్ లక్ష్మణ్ నాయక్, మాలోత్ పందు నాయక్, మాలోత్ రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు కుర్చీలు, పలకలు, ప్లేట్లు అందజేత

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపాలిటీ గాంధీనగర్ కాలనీలో గల అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు కాంగ్రెస్ యువ నాయకుడు మెంట రాజు, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ చేతుల మీదుగా చిన్న పిల్లల కుర్చీలు, పలకలు, ప్లేట్లు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ.. మెంట రాజును అభినందించి, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని కొనియాడారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రాజు కాలనీ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ల సోమారెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, మండల పట్టణ అధన్యక్షులు వంగాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి సాగు విధానంలో సమయాను కూలంగా జాగ్రత్తలు తీసుకోవాలి

మోత్కూర్ ప్రభాతవార్త:



అధిక సాంద్రత పత్తి పంటను శుక్రవారం ఏరువాక కేంద్రం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం యాదాద్రి భువనగిరి పరిశీలించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ బి.అనిల్‌కుమార్, కే.మమతలు పరిశీలించి, అధిక సాంద్రత, పత్తి సాగు విధానంలో సమయానుకూలంగా తీసుకోవలసిన జాగ్రత్తలను, కాటన్ స్పెషల్ ప్రాజెక్టు ఐసీఏఆర్-సీఐసీఆర్ యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని, లాభాలను వివరించారు.

## పంచాయతీ కార్యాలయంలో ముసాయిదా ఓటర్ల జాబితా

అడ్డగూడూరు ప్రభాతవార్త:



రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఓటర్ జాబితా ముసాయిదా రూపొందించి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేశామని శుక్రవారం ఎంపీడీవో శంకరయ్య తెలిపారు. అందులో ఏమైనా పొరపాట్లు ఉంటే గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఈనెల 21 వరకు అభ్యంతరాలు స్వీకరించి తప్పులుంటే సరిదిద్దుతామన్నారు. రాజకీయ పార్టీల, మండల స్థాయి ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి 28న తుది జాబితాను విడుదల చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

పెన్‌పహాడ్,13సెప్టెంబర్,ప్రభాతవార్త:

కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం దేశ వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సిపిఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో డిజి భవన్‌లో సీతారామ్ ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ భారత రాజకీయాలోల అరుదైన వ్యక్తి ఏచూరి ఎత్తిన జెండాను దించకుండా నమ్మిన సిద్ధాంతంతో రాజీ పడకుండా అందరి అభిమానాన్ని చూరగొన్న వ్యక్తి తెలుగు కుటుంబంలో పుట్టడం గర్వకారణంగా భావించాలని అన్నారు. సందరయ్య తరువాత జాతీయ స్థాయిలో ఏచూరి ప్రసిద్ధి గాంచిన మేధావిగా ,విద్యార్థిదశలోనే యూనివర్సిటీ అధ్యక్షుడిగా ఎన్నికై ఉద్యమాలు చేశారని కొనియాడారు. ధనియాకుల శ్రీనివాస్,ఒగ్గ మట్టయ్య, నరసయ్య, నాగరాజు, ఎల్లమ్మ,సైదమ్మ,నరేష్ పాల్గొన్నారు.

## ఘనంగా అన్నప్రసాద వితరణ

పెన్‌పహాడ్,13సెప్టెంబర్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగాల గ్రామంలో లొడంగి నాగరాజు ఇంటివద్ద ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శక్రవారం రాత్రి అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మధు కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ అన్నప్రసాదాన్ని ప్రతి ఒక్కరూ భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గణేషుని ఆశిస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ,అందరూ భక్తి భావంతో మెలగాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మామిడి శేఖర్,లొడంగి నాగరాజు, మాగి వెంకటేశ్వర్లు, మామిడి రాంబాబు, బత్తిని అంజయ్య, సురభి చరణ్, సురభి జీవన్,నూకల వెంకన్న,మండల సైదులు,సురభి లక్ష్మయ్య,అనిల్ ,తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

పెన్‌పహాడ్,13సెప్టెంబర్,ప్రభాతవార్త:



చిరుధాన్యాలతో గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిపా అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని మేగ్యా తండా గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో నిర్వహించిన పోషణ్ అభియాన్‌లో భాగంగా గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన కల్పించి మాట్లాడారు.ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషక పదార్థాలు స్వీకరించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.అదేవిదంగా పెన్‌పహాడ్ గ్రామంలోని అంగన్వాడీ సెంటర్-2లో సిబ్బంది ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్‌పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత,పంచాయతీ కార్యదర్శి సంజయ్, ఉపాధ్యాయులు రమేష్, ఎన్ఎం సరిత,అంగన్వాడీ కార్యకర్తలు ఉర్మిళ, నాగమణి,లక్ష్మి,గర్భిణి స్త్రీలు,తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సిద్ధం

పెన్‌పహాడ్,13సెప్టెంబర్,ప్రభాతవార్త:

రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నుండి వార్డులవారిగా గ్రామ పంచాయతీ ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని ఎంపిడివో జంజనం వెంకటేశ్వర్‌రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు జాబితాలో తమ ఓటును పరిశీలించుకోవాలని,ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే లిఖితపూర్వకంగా సంబందిత గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఈ నెల 21వ తేదీ సాయంత్రం 5 గంటలోగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయన ఆదేశాలమేరకు పెన్‌పహాడ్ గ్రామ పంచాతీ కార్యాలయంలో గ్రామ ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితా ప్రతులను వార్డులవారిగా ఉంచినట్లు కార్యదర్శి నాగరాజు తెలిపారు.ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును తనిఖీ చేసుకుని ఏవైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ విజయ, ఆశాలు వెంకటరమణ, కవిత, వివికె మమత, కారోబార్ శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

